


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

సోమవారం, 01 డిసెంబర్ 2025

పేజీలు 14


ఒక్కో పట్టాకే లక్ష రూపాయల వసూలు..

కీలకంగా వ్యవహరిస్తున్న మున్సిపల్ ఉద్యోగి పాత్ర

# కాసులిస్తే ఇంటి పట్టాలు రెడీ..!

03

## పట్టాలను అందించేందుకు గత కమిషనర్ డిజిటల్ కీతో వ్యవహారం

రండి బాబు రండి పట్టాలు కావాలంటే లక్ష రూపాయలు తేవండి..! పట్టాలు పుచ్చుకోండి.!! ధర్మవరం పట్టణంలోని మున్సిపల్ ఉద్యోగి బహిరంగ వేలం పాట పాడుతున్నాడు. ప్రభుత్వ స్థలాలకు సంబంధించి పట్టాలు అందించడంలో ఆరితేరిన సదరు మున్సిపల్ ఉద్యోగి ఏకంగా గతంలో మున్సిపల్ కమిషనర్‌గా వ్యవహరించిన డిజిటల్ కీ ని కీలకంగా మార్చి దాని ద్వారా యథేచ్ఛగా పట్టాలను సృష్టించి పేదలకు పంచాల్సిన భూమిని రూ.లక్షలకు ఎరవేసి ధారా దత్తం చేస్తున్నాడు.

ధర్మవరం టౌన్ న్యూస్



2 కథనం

అక్రమ ఆర్జనలో

# 3డీ ఎఫెక్ట్

## గత ఐదేళ్ల నుంచి చెప్పిందే రేటు
## ప్రతి పనికి ఓ రేటు ఫిక్స్
## డీల్ కుదర్శన్ ఇదే పని జరగదు

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** నగరంలోని బళ్లారి బైపాస్ రోడ్డులో ఉన్న డి3 విద్యుత్ సెక్షన్ అవినీతి అక్రమాలకు కేంద్రబిందువుగా మారింది. గత ఐదేళ్ల కాలం నుంచి ఆ అధికారి ప్రతి అంశానికి సంబంధించి ఒక రేటును ఫిక్స్ చేశారు. ఆయన చేసిన రేటును అందించకపోతే కనీసం ఫైలు కదలదు.. గత ఐదేళ్ల నుంచి ఇదే తంతు కొనసాగుతున్న ఉన్నతాధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయింది. డి3 విద్యుత్ శాఖ పరిధిలో ఎస్టిమేషన్ మొదలు పనులు పూర్తి అయ్యేంతవరకు ప్రతి వ్యవహారానికి చేయి తడపనిదే పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొంది. ప్రతి ఫైలుకు ఓ రేటును పెట్టడంతో కన్జ్యూమర్లు లబోదిబో అంటున్నారు. ఇదేమి వ్యవహారం అంటూ సదరు అధికారి వ్యవహారంతో తీవ్ర విసుగు చెందిన కన్జ్యూమర్లు

మిగతా 2లో




నిర్లక్ష్యానికి నిలువుటద్దం

# గుణపాఠం నేర్వని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

ఇటీవల విద్యుత్ కనెక్షన్ కట్ చేసిన ఇష్టానుసారంగా వ్యవహారం

అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం

**అనంతపురం, మేజర్ న్యూస్**

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యం నిలువుటదగా మారింది. కనీస భద్రతను కూడా పూర్తిగా మర్చిపోయి ఇష్టానుసారంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని విద్యుత్ అధికారుల వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది.. ఇటీవల అత్యవసర వైద్య విభాగానికి విద్యుత్ కనెక్షన్ ను గుర్తు తెలియని వ్యక్తిగా వచ్చి కట్ చేసి వెళ్లిపోయాడు. ఆనాడు ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరిపించుకున్నారు. కానీ భద్రతను మాత్రం అదే విధంగా కొనసాగిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని



అన్ని విభాగాలకు కేబుల్ ప్రధాన కేంద్రం వద్ద అత్యంత జాగ్రత్తలతో పకడ్బందీ చర్యలను చేపట్టాల్సిన అధికార యంత్రాంగం ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏకంగా గేటులను పూర్తిగా తెరిచి వేసి ఎవరైనా వచ్చి వాటిలో ఉన్న కేబుల్ లను కట్ చేస్తే ఆసుపత్రిలోని రోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

మిగతా 2లో

# కోటికే శరగోపం..

అనుమతులు లేకుండా నిర్మిస్తున్నా చోద్యం చూస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..

బహుళ అంతస్తుల నిర్మాణాల్లో భారీ చేతివాటం..

ప్రబల నిదర్శనంగా నిలుస్తున్న అరవింద్ నగర్ లోని భవంతి



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్**

అనంతనగరంలో అడ్డగోలుగా నిర్మాణాలు సాగుతున్నాయి. కోట్లాది రూపాయల పన్నులను భవన నిర్మాణాల యజమానులు యదేచ్ఛగా ఎగ్గొడుతున్న నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తూ ఉండడం వెనక పెద్ద మతలబు ఏమీ లేదు. తిలా పాపం తల పిడకడు అన్నచందంగా ఎవరి వాటాలు వారికి తాన్చనుగా వెళుతుంటే ఇక సమస్య ఉంది అన్నది వారి అభిమతంగా వ్యవహరిస్తుండడం సిగ్గుచేటు.

04

# సర్కార్,ఎగ్మోర్ సహా మరికొన్ని రైళ్ళకు సంక్రాంతి నుంచి ఎల్ హెచ్ బీ బోగీలు...



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే సర్కార్,ఎగ్మోర్ సహా మరికొన్ని రైలుసర్వీసులకు సంక్రాంతి నుంచి అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానం తో రూపొందించిన ఎల్ హెచ్ బీ బోగీలతో నడపాలని రైల్వే శాఖ నిర్ణయించింది. కాచిగూడ నుంచి చెంగల్పట్టు వెళ్ళే నంబర్ 17652 ఎగ్మోర్ ఎక్స్ ప్రెస్ కు జనవరి 13 నుంచి, చెంగల్పట్టు నుంచి కాచిగూడ వెళ్ళే నంబర్ 17651 ఎగ్మోర్ ఎక్స్ ప్రెస్ కు జనవరి 17 నుంచి,చెంగల్పట్టు నుంచి కాకినాడ పోర్ట్ కు వెళ్ళే నంబర్ 17643 సర్కార్ ఎక్స్ ప్రెస్ కు జనవరి 14 నుంచి, కాకినాడ పోర్ట్ నుంచి చెంగల్పట్టు వెళ్ళే నంబర్ 17644 సర్కార్ ఎక్స్ ప్రెస్ కు జనవరి 16 నుంచి, కాచిగూడ నుంచి పాండిచ్చేరి వెళ్ళే నంబర్ 17653 ఎక్స్ ప్రెస్ కు జనవరి 14 నుంచి, పాండిచ్చేరి నుంచి కాకినాడ పోర్ట్ కు వెళ్ళే నంబర్ 17654 ఎక్స్ ప్రెస్ కు జనవరి 16 నుంచి,కాకినాడ పోర్ట్- పాండిచ్చేరి-కాకినాడ పోర్ట్ లమధ్య తిరిగే నంబర్ 17655/56 ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులకు జనవరి 15 నుంచి ఎల్ హెచ్ బీ బోగీలతో నడుపుతున్నట్లు వారు తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలకు

# పాల్పడితే చట్టపరమైన చర్యలు

### కార్డెన్ సర్చ్ లో హెచ్చరించిన రూరల్, అర్బన్ సీఐ లు

రాయదుర్గం, మేజర్ న్యూస్: గ్రామంలో ఎవరైనా మట్కా రాయడం, గ్యాంబ్లింగ్ ఆడడం, గంజాయి, కర్నాటక మద్యం అమ్మడం, మహిళలను వేధించడం, దొంగతనాలకు పాల్పడడం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ జయానాయక్, రూరల్ సీఐ వెంకటరమణ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఐదు మండలాల ఎస్.ఐలు, పోలీస్ సిబ్బందితో కలిసి రాయదుర్గం మండలంలోని టి.వీరాపురం గ్రామంలో వారు ఆదివారం కార్డెన్ సర్చ్ (నాకాబంది) నిర్వహించారు. అనుమానితుల ఇళ్లను అణవణువు సోదా చేశారు. ఈ సర్చ్ లో ఇద్దరు మట్కా బీటర్లను అరెస్ట్ చేసి వారి నుండి చీటీలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే నెంబర్ ప్లేట్ లేని, సక్రమమైన రికార్డులు చూపని 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేరచరిత కలిగిన వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. నేరస్థులను



ప్రోత్సహించిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే వాహనాలు డ్రైవింగ్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, ఇతర చట్టాలపై వారు అవగాహన కల్పించారు. పనులు చేసుకుంటూ ప్రశాంతంగా జీవితం సాగించాలని ,పనులు చేసుకోకుండా జులాయి గా తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ముఖ్యంగా యువత రాత్రి ,పగలు బస్టాండ్ లలో బాతాఖాని కొట్టడం మానుకోవాలన్నారు. ఇప్పటికే అసాంఘిక కార్యకలాపాలతో మీ గ్రామానికి చెడ్డ పేరు ఉందని , ఆ చెడ్డ పేరు పోవాలంటే మీ అందరిలో మార్పు రావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం, గుమ్మగట్ట, డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు ఎస్.ఐ.లు ప్రసాద్, ఈశ్వరయ్య, గురుప్రసాద్ రెడ్డి, నభిరసూల్, నాగమధు, పీఎస్ఐ నవీన్ కుమార్‌తో పాటు ఆయా మండలాల ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి

## ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : చట్టాల పట్ల, సమాజంలో ప్రతి ఒక్కరికి బాధ్యత ఉండాలని, ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.. ఆదివారం మండలంలోని ఎం.హనుమాపురంలో పౌర హక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు.. నిత్యం సాంకేతిక పరిజ్ఞానం పెంచుకో వాలన్నారు. బాల్య వివాహాలను ప్రోత్సహించొద్దని, చదువుకో ముందర పెళ్ళెందుకు తొందర అంటూ ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ప్రజలకు సూచించారు. భావితరాల భవిష్యత్తు కోసం విద్యావిజ్ఞానంతోనే సమాజ శ్రేయస్సు అవసరమని ఆయన పేర్కొన్నారు.

# ఇబ్బందులో ఉన్న కార్యకర్తకు ఆర్థిక సహాయం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దర్గా హొన్నూర్ గ్రామం నందు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తెలుగుదేశం కార్యకర్త రాజు కి రూ.5వేలు రూపాయలను ఆర్థిక సహాయం చేసిన మాజీ సర్పంచ్ కేసన్నకి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆనంద్, వన్నూరప్ప, నాగప్ప, రఫీ, వన్నెల్లి వన్నూరు స్వామి, భీమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంకు పక్కలోనే దుర్వాసన

## పట్టించుకోని అధికారులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూర్ సమీపంలోని రోడ్డు ప్రక్కనే నీటి ట్యాంకు వద్ద చెత్తాచెదరం మురికి నీరు నిలువ ఉండి దుర్వాసన కంపు కొడుతున్న పట్టించుకునే నాథుడే కరవయ్యారు. ఈ గ్రామంలో స్వచ్ఛభారత్ ఎక్కడ కనిపించడం లేదు. ఇంటింటికి తిరిగి వ్యక్తిగత శుభ్రత పరిసరాలు పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఇక్కడ, క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చేదిద్దడానికి గ్రామ పంచాయతీ కృషి చేస్తున్నారు. ఇక్కడ ఈ పద్ధతి కనిపించడం లేదు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర ఇక్కడ పాటించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్యాంక్ దగ్గర ఉన్న చెత్తాచెదరం, మురికి నీరు దుర్వాసన తొలగించవలసిన బాధ్యత ఎంతైనా ఉంది.

# అక్రమ ఆర్జనలో 3డీ ఎఫెక్ట్

▸▸ మొదటి పేజీ తరువాయి


సూర్య
25 Nov 2025 - Page 1
విద్యుత్ డిఇ..
అవినీతిలో 3డి

ఉన్నతాధికారులకు కూడా అనేకసార్లు ఫిర్యాదు చేశారు.

**అవినీతి అక్రమాలలో రారాజు** : విద్యుత్ శాఖకు సంబంధించి ఏకంగా బళ్లారి బైపాస్ లో ఉన్న డి త్రి సెక్షన్ అవినీతి అక్రమాలకు కేంద్రబిందువుగా మారింది. గత ఐదేళ్ల కాలం నుంచి లక్షలకు లక్షలు పోగేసుకున్న సదరు అధికారి వ్యవహారం విద్యుత్ శాఖలోనే తీవ్ర చర్చనీ అంశంగా మారింది. భారీ అక్రమాలకు పాల్పడిన నేపథ్యంలో ఆయనపై అధికారులు కొరడా జులిపించారు. అంతటితో ఆగకుండా తిరిగి బాధ్యతలు స్వీకరించిన ఆయన పద్ధతిలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. దీనికి తోడు ఎస్టిమేషన్ వ్యవహారంలో కూడా భారీ ఎత్తున చేతులు మార్చి ఇష్టానుసారంగా వాటిని తీర్చిదిద్ది భారీ అక్రమాలకు పాల్పడినట్లుగా అనేక ఆరోపణలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. సదరధికారి వ్యవహారం కార్పొరేట్ స్థాయికి చేరిన కూడా అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర దుమారం రేకుతోంది.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని యలగల వంక గ్రామానికి చెందిన వైయస్సార్సీపి నాయకులు గొల్ల వెంకటేష్ కుమారుడు సంతోష్, గొల్ల వీరేష్ కూతురు ప్రీతి పెళ్లి వేడుకలు వీరి స్వగృహములో జరిగాయి. ఈ వివాహ వేడుకలకు ఉరవకొండ నియోజవర్గ ఇన్చార్జి వైసిపి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న, సర్పంచ్ మారుతి, కన్వీనర్ మచ్చప్ప, వైసిపి నాయకులు శివలింగప్ప, తిమ్మారెడ్డి, సంతోష్ రెడ్డి, గొల్ల తిప్పేస్వామి, గొల్ల రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, కురుబ బసవరాజు, పాతన్న, పూలు ప్రసాద్, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిగాని పల్లిలో కనకదాస జయంతి వేడుకలు



కనేకల్లు, మేనేజర్ న్యూస్ : కనేకల్ మండల పరిధిలోని అదిగానీపల్లి గ్రామంలో శ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే గంగ పూజా నిర్వహించారు. సాయంత్రం గ్రామ పుర వీధులో కనకదాస్ చిత్ర పటాన్ని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు గోపాల గురుస్వామి, ఎల్లప్ప, మణి, విరూపాక్ష, ఆంజనేయ, పూజారి హనుమంతప్ప, నాగేష్, వంశీ, కళ్యాణ్, వన్నారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో

# గుంతకల్ మాంటిసోరి విద్యార్థులు విజయం




గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : ఆల్ ఇండియా ఇన్విటేషన్ కరాటి ఛాంపియన్షిప్ స్థాయి పోటీలు కర్ణాటక రాష్ట్రంలో బళ్లారి పట్టణం లో ఆదివారం ఘనంగా జరిగాయి. అందులో భాగంగా అనంతపూర్ జిల్లా గుంతకల్ మాంటిసోరి పాఠశాలలోనే మాస్టర్ తలారి మల్లికార్జున తన విద్యార్థులను ఆ పోటీలో పాల్గొనించి ఘన విజయం సాధించారు. ఈ పోటీలలో వెయిట్ కేటగిరి అండర్ 30 కేజీస్లో నాలుగవ తరగతి ఇషాన్ మూడవ స్థానం, వెయిట్ కేటగిరి అండర్ 20 కేజీస్లో మూడవ తరగతి సాత్విక మూడవ స్థానం లో ఘన విజయం సాధించారు. అదేవిధంగానే వెయిట్ కేటగిరి అండర్ 40 కేజీస్లో మూడవ తరగతి లక్షిత్ మూడవ స్థానం, వెయిట్ కేటగిరి అండర్ 50 కేజీస్లో ఏడవ తరగతి హర్షిత్ రెడ్డి మొదటి స్థానం, వెయిట్ కేటగిరి అండర్ 35 కేజీస్లో ఏడవ తరగతి ఆరిఫ్ మూడవ స్థానం లో ఘన ఫైట్ లో రెండవ స్థానం లో విజయం సాధించడం జరిగింది. వెయిట్ కేటగిరి అండర్ 35 కేజీస్లో ఏడవ తరగతి లక్ష్మీ నరసింహ మూడవ స్థానం, వెయిట్ కేటగిరి అండర్ 25 కేజీస్లో రెండవ తరగతి లక్కీ మూడవ స్థానం లో ఘన ఫైట్ లో మొదటి స్థానం విజయం సాధించడం జరిగింది. వెయిట్ కేటగిరి అండర్ 40 కేజీస్లో ఏడవ తరగతి మణికంఠ మొదటి స్థానంలో ఘన విజయం సాధించడం జరిగింది. మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యులైన పువ్వాడి శ్రీనివాసులు, నాగర్జున కర్ణాటక, బండారు అనిల్, వంశి కుమార్ విజయం సాధించిన పిల్లలను సత్కరించడం జరిగింది.

# గుణపాఠం నేర్వని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి

▸▸ మొదటి పేజీ తరువాయి



**గుణపాఠం నేర్వని అధికార యంత్రాంగం** : ఇటీవల చోటు చేసుకుంటున్నా అనేక కార్యకలాపాలకు సంబంధించి ఎప్పటికప్పుడు పకడ్బందీగా చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం తమ నిర్లక్ష్యాన్ని మాత్రం కొనసాగిస్తున్నారు. ఏకంగా ఎలాంటి భద్రతా ప్రమాణాలను పాటించకుండా ఇలా గాలికి వదిలేసిన వైనంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని యంత్రాంగం తమ కనీస బాధ్యతలను మరిచిపోయి వ్యవహరిస్తున్న తీరుతో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదం ఏర్పడింది. ఎన్ని సంఘటనలు జరుగుతున్న వాటి ద్వారా తన నిర్లక్ష్యాన్ని రూపుదిద్దుకోవాల్సిన అధికార యంత్రాంగం తమ నిర్లక్ష్యాన్ని మాత్రం కొనసాగిస్తున్నారు. దీంతో పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిం దంటూ విమర్శలు వెలువెత్తుతున్నాయి. వారు తమ కనీస బాధ్యతలను నిర్వర్తించలేక ఇలా గాలికి వదిలేసి వెళ్లడంపై రోగులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమా అంటూ ప్రశ్నిస్తున్నారు.

# చిన్నారి భవిష్యత్తుకు రూ.2లక్షలు, చదువు బాధ్యతకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

**శవ రాజకీయం చేస్తే వైసిపి కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటాం - శ్రావణి తల్లిదండ్రులు**

**విలువలతో కూడిన రాజకీయం చేయాలి**

**శవ రాజకీయం చేస్తున్న వైసిపి -వై పి రమేష్**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన తలారి శ్రావణి ఇటీవల ఆత్మహత్యకు పాల్పడి మరణించారు. మృతురాలు శ్రావణి కుమార్తెకు ఎమ్మెల్యే సురేంద్రబాబు రెండు లక్షల రూపాయలు, చిన్నారి చదువు బాధ్యతలకు హామీ ఇచ్చినట్లు మృతురాలు శ్రావణి తల్లిదండ్రుల పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ మాజీ చైర్మన్ వై పి రమేష్ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో వై పి రమేష్, మృతురాలు శ్రావణి తల్లిదండ్రులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీ తలారి రంగయ్య, విలువలతో కూడిన రాజకీయం చేయాలని, శవ రాజకీయాలు చేయడం తగదని వైపి రమేష్ హితవు పలికారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు నియోజకవర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దడం, అభివృద్ధికి బాటలు వేయడం, రాబోయే రోజుల్లో వైసిపి ఉనికిని కాపాడుకోవడం కోసం ఎమ్మెల్యే సురేంద్రబాబు పై విమర్శలు వేయడం తగదు అన్నారు శ్రావణి ఆత్మహత్య చేసుకోవడం వల్ల, అనాథగా మిగిలిపోయిన చిన్నారి భవిష్యత్తుకు, రెండు లక్షల రూపాయలు ఫిక్స్ డిపాజిట్, ఎమ్మెల్యే చేస్తారని, చిన్నారి చదువులు బాధ్యత కూడా ఎమ్మెల్యే చూసుకుంటానని హామీ ఇచ్చారని వైపి రమేష్ పేర్కొన్నారు. మాజీ సీఎం, శవరాజకీయాలు మొదలుపెట్టి, ఆ పార్టీ నాయకులతో కూడా శవ రాజకీయం చేయిస్తున్నారని వైపి రమేష్ ఎద్దేవ చేశారు. బ్రహ్మసముద్రం మండలం, ఎనకల్లు గ్రామానికి చెందిన బోయ ఆనంద్ ఆత్మహత్య అని కొన్ని చానల్ ద్వారా చూసామన్నారు. బోయ ఆనంద్ ఆత్మహత్య, లేక హత్య అనే విచారణ పోలీసులు నిర్ధారణ చేస్తారని, అది ఆత్మహత్య కాదు, హత్య అని పోలీసులు వెల్లడిస్తే తెలుగుదేశం పార్టీ తరఫున ఆనంద్ కుటుంబానికి అండగా ఉంటామని వైపే రమేష్ అన్నారు. వైసిపి పార్టీ నాయకులు శవ రాజకీయాలు మానుకోవాలని సమావేశంలో వై పి రమేష్ శ్రావణి తల్లిదండ్రులు, మీడియా సమావేశంలో పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల మీదుగా ప్రత్యేక రైళ్లు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మధ్య రైల్వే తెలుగురాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. రామేశ్వరం నుంచి తిరుపతి వెళ్ళే నంబర్ 06080 ఎక్స్ ప్రెస్ ఈనెల 02,09 తేదీల్లో మంగళ వారం సాయంత్రం 04:30 గంటలకు రామేశ్వరం నుంచి బయలుదేరి, బుధవారం ఉదయం 10:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి రామేశ్వరం వెళ్ళే నంబర్ 06079 ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 03,10 తేదీల్లో బుధవారాల్లో ఉదయం 11:55 గంటలకు తిరుపతి నుంచి బయలుదేరి గురువారం తెల్లవారుజామున 04:45 గంటలకు రామేశ్వరం చేరుకుంటుంది. సికింద్రాబాద్ నుంచి అనకాపల్లి వెళ్ళే నంబర్ 07041 ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 07 నుంచి 28 వరకు ప్రతి ఆదివారం సికింద్రాబాద్ నుంచి బయలు దేరుతుంది. తిరుగు ప్రయాణంలో అనకాపల్లి నుంచి సికింద్రాబాద్ వెళ్ళే నంబర్ 07042 ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 08 నుంచి 29 వరకు ప్రతి సోమవారాల్లో అనకాపల్లి నుంచి బయలుదేరుతుంది. శాంత్రగచ్చి నుంచి యలహంక వెళ్ళే నంబర్ 02863 ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 04 నుంచి 25 వరకు ప్రతి గురువారాల్లో శాంత్రగచ్చి నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో యలహంక నుంచి శాంత్రగచ్చి వెళ్ళే నంబర్ 02864 ఎక్స్ ప్రెస్ డిసెంబర్ 06 నుంచి 27 వరకు ప్రతి శనివారాల్లో యలహంక నుంచి బయలుదేరుతుంది.

# క్రికెట్ పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయులు



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ పర్యవేక్షణలో మండలంలోని నాలుగు క్లస్టర్ల నుండి బెస్ట్ ప్లేయర్స్ ని తీసుకొని పురుష ఉపాధ్యాయులకు రెండు క్రికెట్ టీములు వాటి పేర్లు కపిల్ దేవ్ టీము సచిన్ టెండుల్కర్ టీమ్స్ గా నామకరణం చేసి రెండు జట్లకు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ క్రికెట్ పోటీలో సచిన్ టీము బ్యాటింగ్ ఎంచుకొని 15 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది కపిల్ దేవ్ టీము 14 ఓవర్లలో 6 ఆరు వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసి 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కపిల్ దేవ్ టీంలోని నాగరాజు మూడు వికెట్లు తీసి 26 పరుగులు చేసి అందుకున్నారు. బెస్ట్ మ్యాన్ బాలచంద్ర బెస్ట్ బౌలర్ నరేష్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ యుగంధర్ అందుకున్నారు. అలాగే 20మంది మహిళా ఉపాధ్యాయునీలకు సంబంధించి త్రో బాల్ రెండు జట్లను ఏర్పాటు చేసి పోటీలు నిర్వహించడం జరిగింది. ఒక జట్టుకు ఝాన్సీ లక్ష్మీబాయి మరొక జట్టుకు రుద్రమదేవి అని నామకరణం చేయడం జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి టీం పై రుద్రమదేవి టీం 21 -17, 21-19 తేడాతో విజయం సాధించింది బెస్ట్ ప్లేయర్స్ గా హనీ మేడము, ఫర్హా మేడమ్ రావడం జరిగింది. అంతేకాకుండా బెస్ట్ ప్లేయర్స్ ని డివిజనల్ లెవెల్ స్థాయి పోటీలకు చేయడం జరిగింది. అంతేకాకుండా ఉదయం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీడీవో,విజయ భాస్కర్, సబ్ ఇన్స్పెక్టర్ నబి రసూల్, ఎంఈఓ లు వీరన్న, మల్లికార్జున ప్రధానోపాధ్యాయులు ఆదిశేషయ్య, టిడిపి సీనియర్ నాయకులు సంగప్ప, నవీన్, పేరెంట్స్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ కోటి రెడ్డి, ఎస్జీఎఫ్ కోఆర్డినేటర్ బోగేష్, ఉపాధ్యాయ సంఘ నాయకులు శరణప్ప, రాఘవేంద్రరావు, ఉపాధ్యాయులు సుధీరు, నాగరాజు, పవన్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణంరాజు, రూప, మండలంలోని ప్రాంతాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాసులిస్తే ఇంటి పట్టాలు రెడీ..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

చెప్పేవారు లేక ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్న నేపథ్యంలో కాసులకు కక్కుర్తి పడి ఈ వ్యవహారానికి అతను తెర లేపాడని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులైన పేదలకు అందించాల్సిన వాటిని కుంటి సాకులు చెబుతూ ఏకంగా వారికి చెందాల్సిన భూమిని బడా బాబులకు ధారా దత్తం చేస్తున్నాడు. ఒక్కో పట్టా 50 వేల నుంచి లక్ష రూపాయలకు వేలం వేసి అమ్ముతున్నాడు.

**పట్టాలలో డూప్లికేట్** : డూప్లికేట్ పట్టాలను సృష్టించడంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న సదరు మున్సిపల్ కార్యాలయ ఉద్యోగి ఏకంగా ఇండ్ల పట్టాల విషయంలో డూప్లికేట్ పట్టాలను సృష్టించి వాటి ద్వారా రూ.లక్షలకు వడగలెత్తుతున్నాడు. ఇందులో భాగంగా ప్లాట్ నెంబర్ ఒకటే కానీ డూప్లికేట్ పట్టాలను సృష్టించి అమాయకమైన వారికి వాటిని అంటగడుతున్నాడు. ఒకే ప్లాట్ కు సంబంధించి డబుల్ ఎంట్రీ చేసి వారిని మోసం చేస్తున్నాడు. ఇందులో ఎవరి భాగం వారు పంచుకుంటూ ఏకంగా మున్సిపల్ ఉద్యోగి కంప్యూటర్ ఆపరేటర్ల దందా యథేచ్ఛగా కొనసాగుతోంది. నీకెంత నాకెంత ఇదే వారి తంతు దీంతో ఏకంగా ధర్మవరం మున్సిపల్ పరిధిలో ఉన్న అనేక ప్రభుత్వ భూముల్లో ప్లాట్లను సృష్టించి వాటిని అమాయక ప్రజలకు అమ్మేస్తున్నారు. ఈ వ్యవహారం గత కొన్ని సంవత్సరాలనుంచి జరుగుతుండగా వారి అక్రమ సంపాదనకు ఎలాంటి అడ్డు అదుపు లేకపోవడంతో ఈ వ్యవహారం అత్యంత చాకచక్యంగా కొనసాగుతోంది. వీటికి అడ్డుకట్ట వేయాలని పలువురు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు

# నసనకోట ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎంపీ



కంబదూరు, మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజలు, సుఖ సంతోషాలతో ఉండాలని నసనకోట ముత్యాలమ్మ ఆలయంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎంపీ తలారి రంగయ్యకు ఆలయ ప్రాంగణంలో దేవి మాత అర్చనతో పాటు ఘన సన్మానం చేశారు. పి వెంకటంపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు పవన్ కుమారుడు అకిరా నందన్ కేశఖండన కార్యక్రమంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నాగరాజు, ఎంపీపీ అంజి, కంబదూర్ ఎంపీపీ భీమేష్, సెట్టూరు కన్వీనర్ ఎమ్మెస్ హనుమంతరాయుడు, బ్రహ్మసముద్రం కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, యువజన విభాగం కార్యదర్శి రామాంజనేయులు, బేరిల రాజు, పాత లింగ, వెంకటం పల్లి రాజు, జనార్ధన్, రాజు నాయక్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నేటి నుండి 41 రోజులపాటు నిత్య అన్నదానం

**అన్నదాన సమితి కార్యదర్శి రాపా ప్రకాష్**





కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు నేడు డిసెంబరు ఒకటవ తేదీ నుండి 41 రోజులపాటు దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్ అధ్యక్షులు కర్ణాటము సుబ్రహ్మణ్యం తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12:30 గంటలకు నిత్య అన్నదానం కొనసాగుతుంది అన్నారు కనేకల్ మండల వ్యాప్తంగా ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి మాలవేసిన భక్తులు మరియు ఏ మాలవేసిన భక్తులైన ఈ అన్న దానికి కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా వివిధ పనుల మీద కనేకల్ కి వచ్చిన ఏ మాల ధరించిన స్వాములైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదానంలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ 41 రోజులపాటు అన్నదానము భక్తులు ఇచ్చిన విరాళాలతోనే నడుపుతున్నట్లు వారు తెలిపారు. భక్తులు ఇచ్చిన విరాళాలు తప్ప ఏ ఇతర ఆదాయాలు దేవాలయమునకు లేవని తెలిపారు. ఎవరైనా దేవాలయంలో అన్నదానం చేయదలుచుకున్న వారు ఒక్కసారి 10.116 శాశ్వత అన్నదానము చెందాకి రాసిన యెడల ప్రతి సంవత్సరం వారి పేరు మీద ఒక్కరోజు అభిషేకాలు అర్చన చేసి అన్నదానం జరపబడును. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో 41 రోజులపాటు జరిగే అన్నదాని కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవాలయ అభివృద్ధికి తోడ్పడాలని వారు విజ్ఞప్తి చేశారు.




# ఆప్టా నూతన కార్యవర్గం ఏర్పాటు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ ( ఆప్టా) రాష్ట్ర కార్యవర్గ సమావేశం మచిలీపట్నం సన్ స్టార్ స్కూలు లో నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతున్న ఏజీఎస్ గణపతి రావు పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి, అదే విధంగా నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కర్నూలు పట్టణానికి చెందిన కాకి ప్రకాష్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మచిలీ పట్టణానికి చెందిన మెహదీ, అన్ని జిల్లాల కార్యవర్గ సభ్యులు కలసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మోడల్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులుగా ఎస్జీటీలను ప్రమోషన్ ద్వారా నియమించవలనని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటుకు కల్పించాలని టెట్ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సి.గోపాల్ రెడ్డి, కె వెంకటరత్నం, ఆర్థిక కార్యదర్శి బిఏ శంకర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ చాక్లెట్ ప్యాకెట్లు అమ్మకం

**ఏజెన్సీకి రూ.30వేలు జరిమానా**



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం ఉద్దే హాల్ గ్రామంలో పిల్లలకు అమ్మవలసిన చాక్లెట్ ఎలాంటి లైసెన్స్ లేకుండా, తయారు చేసే తేదీ గడువు లేకుండా విక్రయిస్తున్నట్లు తూనికల కొలతల శాఖ అధికారి శంకర్ గుర్తించారు. దుకాణంలో ఉన్న అనేక ప్యాకెట్లను పరిశీలించగా తేదీ లేకుండా విక్రయిస్తున్నట్లు తేలిందని ఆయన తెలిపారు. ఏజెంట్ నిర్వాకుడికి రూ.30 వేలు రూపాయలు జారిమాన విధించారు. మరోసారి ఇలాంటి నకిలీ విక్రయిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## బోయ ఆనంద్ కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా వాల్మీకి జేపీసీ చైర్మన్

### మృతిని చెల్లెళ్లకు రూ.10వేలు ఆర్థిక సాయం

**ఆనంద్ కుటుంబానికి అండగా, న్యాయం జరిగేలా చూస్తాం - డిఎన్ మూర్తి**



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎనకల్లు గ్రామానికి చెందిన మృతుడు బోయ ఆనంద్ కుటుంబ సభ్యులను జిల్లా వాల్మీకి జేపీసీ చైర్మన్ డిఎన్ మూర్తి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వాల్మీకి జేపీసీ చైర్మన్ డిఎన్ మూర్తి మాట్లాడుతూ బోయ ఆనంద్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, బోయ ఆనంద్ మృతి పై అధికారులు దర్యాప్తు నిష్పక్షపాతంగా జరుగుతుందని, మీరు అధైర్య పడకుండా, ధైర్యంగా ఉండాలని, న్యాయం జరిగేలా జిల్లా వాల్మీకి జేపీసీ సభ్యులు చూసుకుంటామని, మృతుడు బోయ ఆనంద్ కుటుంబ సభ్యులకు డి ఎన్ మూర్తి భరోసా కల్పించారు. అనంతరం మృతుని చెల్లెలికి పదివేల ఆర్థిక సాయం జిల్లా వాల్మీకి జేపీసీ చైర్మన్ డిఎన్ మూర్తి అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల కుంట జనార్ధన్, టైలర్ చంద్ర, చిక్కన్న, రాజేష్, రామంజి, శివ తదితరులు పాల్గొన్నారు.

## కోటికే శఠగోపం...

మొదటి పేజీ తరువాయి







ఉదాహరణకు అనంతపురం నగరంలోని అరవింద్ నగర్ లో ఎలాంటి సెల్లార్ అనుమతి లేకుండా భారీ బహుళ అంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ భవనానికి చార్జిషీట్ ఫైల్ చేస్తే అనుమతులు లేకుండా సెల్లార్ నిర్మిస్తున్నందుకు రూ. 80 లక్షల నుంచి కోటి రూపాయల వరకు పెనాల్టీ పడే అవకాశం ఉంది. అదే జరిగితే ఆ పెనాల్టీ నగర పాలక సంస్థ ఆదాయ వనరుగా మారుతుంది. అలా చార్జిషీట్ వేయకపోవడం వల్ల అందులో ఎంతో ఇంతో అనుకున్న లక్షల్లోనే చేతులు మారే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు సంస్థకు రావలసిన పెనాల్టీల విషయంలో చిత్తశుద్ధిగా వ్యవహరించకపోతే.. ఇప్పటికే నవ్వులపాలైన టౌన్ ప్లానింగ్ విభాగం మరింత అభాసపాలు కాక మానదు.

## అఖండ 2 తాండవం చిత్రం ప్రదర్శించే థియేటర్లో...

### మహా శివుని, శివలింగం చిత్రపటం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించాలి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ 2 తాండవం బోయపాటి శ్రీను దర్శకత్వం వహించిన చిత్రం డిసెంబర్ 5 విడుదల సందర్భంగా చిత్రం ఘన విజయం సాధించాలని ఎన్.బి.కె ఆల్ ఇండియా ఫ్యాన్స్ కన్వీనర్ నంబూరీ సతీష్, జీఎల్ శ్రీధర్, బి బి జి తిలక్ కోరారు. అలాగే చిత్రం ప్రదర్శించే ప్రతి థియేటర్లో పరమేశ్వర స్వామి చిత్రపటం శివలింగం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించాలని అభిమానులకు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# ఆసుపత్రికి బయో మెడిసిన్ వ్యర్థాల భయం భయం

- పట్టించుకోని అధికార యంత్రాంగం
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు
- నోరు మెదపని వైనంపై సర్వత్ర విమర్శలు



**అనంతపురం, మేజర్ న్యూస్ :** ఆసుపత్రికి ప్రధాన ఇబ్బందికరమైన అంశానికి సంబంధించి ప్రస్తుతం రోగులకు బయో మెడిసిన్ వ్యర్థాల భయం పట్టుకుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని బయో మెడిసిన్ వ్యర్థాల భయం భయం పట్టుకుంది. కనీస బాధ్యతలను వ్యవహరించకుండా ఇష్టం వచ్చినట్లుగా బయో మెడిసిన్ వ్యర్థాలను రోజుల తరబడి నిలువ ఉంచి వాటి వ్యర్థాలను ఇష్టమొచ్చినట్టుగా తరలిస్తున్నారని పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అంశంపై ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఉన్నతాధికారులు నోరుమెదపకపోవడం పై వారి ప్రమేయం ఏమిటనే ప్రశ్నలు పెద్ద ఎత్తున ఉత్పన్నమవుతున్నాయి. ఇందులో భాగంగా వారు సదరు నూతన కాంట్రాక్టర్ తో ములాఖత్ కావడమే ఇందుకు ప్రధాన నిదర్శనమని విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా అత్యంత దురదృష్టకరమైన దౌర్భాగ్యమైన పరిస్థితికి నూతన కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్న తీరుతో నగరంలోని ప్రజల ప్రాణాలు కూడా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని విమర్శిస్తున్నారు.

> నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పారిశుద్ధ్యం వ్యవహారం రోజురోజుకు దిగజారి పోతోంది. ఎటు చూసినా అనేక విమర్శలు వెలువెత్తుతున్నా. అధికార యంత్రాంగంలో మాత్రం ఎలాంటి మార్పు రాకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఇందులో భాగంగా బయో మెడిసిన్ వ్యర్థాలను ఇష్టమొచ్చినట్లుగా వారు వేరు చేయకుండా అన్నింటినీ ఒకే విధంగా ఎక్కడబడితే అక్కడ పడేసుకుంటూ డంపింగ్ యార్డ్ కు యదేచ్ఛగా చేర్చుతున్నారు. దీనివల్ల బయో మెడిసిన్ వ్యర్థాల ద్వారా నగరంలోని ప్రజల ఇబ్బందులు వారికి ఏమాత్రం పట్టకుండా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు నూతన కాంట్రాక్టర్కు తొత్తులుగా వ్యవహరిస్తూ అతను అందించిన మామూళ్ల మత్తులో తూగుతూ నూతన కాంట్రాక్టర్ కు తొత్తుగా వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అవినీతి ఆక్రమాలకు కేంద్రంగా మారిన నేపథ్యంలో ఇక్కడ జరుగుతున్న నిర్లక్ష్య వైఖరికి సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రస్తుతం బయో మెడిసిన్ వేస్ట్ వల్ల ఎదురయ్యే అనేక సమస్యలపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రికి ఆనుకొని ఉన్న పలు అపార్ట్మెంట్లలో కూడా దీనిపై పెద్ద ఎత్తున చర్చ కొనసాగుతోంది. ఆసుపత్రికి ఆనుకొని ఉన్న అపార్ట్మెంట్ వారికి తీవ్ర దుర్వాసన వెదజల్లుతున్న ఆసుపత్రి వర్గాలు కనీసం పట్టించుకోవడం లేదంటూ విమర్శిస్తున్నారు. దీనికి సంబంధిత అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పెద్దలు కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్న నిర్లక్ష్యానికి కూడా వత్తాసు పలుకుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్ కొనసాగుతోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ కొనసాగుతోంది.

## నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి



**అనంతపురం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం డిసెంబరు 1వతేదీన ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు 8977716661కు కాల్ చేసి, తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

**'దిత్వా' తుఫాను వేళ అప్రమత్తంగా ఉండండి :** 'దిత్వా' తుఫాను కారణంగా ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని 9 జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆ సంస్థ సిఎండి శివ శంకర్ లోతేటి సూచించారు. భారీ వర్షం కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే, సరఫరా పునరుద్ధరణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షం కురిసే సందర్భంలో విద్యుత్ వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ లైన్లు తెగిపోవడం, స్తంభాలు కూలిపోవడం లాంటి సంఘటనలు జరిగినట్లయితే వెంటనే తమ సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులకు గానీ సిబ్బందికి గానీ సమాచారం అందించాలని సూచించారు. విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబరు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేసి సమాచారం అందించవచ్చని తెలియజేశారు.





# రూరల్ పోలీసుల ఉక్కుపాదం!!

**కురుకుంట పంచాయతీలో కార్డన్, సెర్చ్!!**

**అక్రమాలపై రూరల్ పోలీసుల సెర్చ్.**

**18 వాహనాలు సీజ్!!**

**అనంతపురం రూరల్‌లో భారీ కార్డన్, సెర్చ్ మద్యం, మట్కా, గంజాయి ర్యాకెట్లపై బిగుసికట్టిన పోలీస్ వలయం**

**ఎస్పి, ఆదేశాలతో ఆపరేషన్, అక్రమ వ్యాపారులపై రూరల్ పోలీసులు తనిఖీలు.**

**వైయస్సార్ కాలనీ నుండి మటన్ మార్కెట్ వరకు.. రూరల్ పోలీసుల కూంబింగ్, సీజ్ చేసిన 2 కార్లు, 2 ఆటోలు, 14 బైక్‌లు!!**

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, ఆదేశాల మేరకు రూరల్ సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు అక్రమ కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపారు. అనంతపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కురుకుంట పంచాయతీ ప్రాంతంలోని వైయస్సార్ కాలనీ, మల్లయ్య కొట్టాల, మటన్ మార్కెట్, రమణ కొట్టాల ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ జరిపి, గంజాయి, మట్కా, అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు.సోదాల సందర్భంగా నెంబర్ లేకుండా నడిపే వాహనాలు అలాగే అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను పోలీసులు తనిఖీ చేసి మొత్తం 2 కార్లు, 2 ఆటోలు, 14 మోటార్ సైకిళ్ళను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు. స్థానికంగా అక్రమ కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు కొనసాగిస్తామని పోలీసులు హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో డి.ఎస్.పి మహబూబ్ భాష, బుక్కరాయసముద్రం సీఐ పుల్లయ్య, సింగనమల, సీఐ, కౌరుట్లయ్య, రూరల్ ఎస్సై, రాంబాబు బృందాలతో కలిసి పాల్గొన్నారు. రూరల్ సబ్ డివిజన్ పరిధిలోని సిబ్బంది సమన్వయంతో ఈ చర్యలు చేపట్టడంతో, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై మరింత చర్యలు కొనసాగనున్నాయని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# వారసుడు 3

వందేళ్ళ చరిత్ర కలిగిన బ్రిడ్జి సంరక్షకుడు..
వంతెనకు 100వ పుట్టినరోజు జరిపిన చారిత్రక
పీస్ మెమోరియల్ హాల్.. రాచానపల్లి వంతెన మధ్య లింకేంటీ..?
యాదృచ్ఛికమే అయినా అద్భుతమే..
చారిత్రక చరిత్రను అనంత ప్రజలకు అందిస్తున్న డిస్కవర్ అనంతపురం అనిల్ కుమార్ కు సర్వత్ర అభినందనలు..

అనంతపురం
మేజర్ న్యూస్ ప్రతినిధి



చరిత్ర పునాదులపై నిర్మితమయ్యే భవితను భావితరాలకు అందించాలన్న తృష్ణతో డిస్కవర్ అనంతపురం వ్యవస్థాపకులు అనిల్ కుమార్ చేస్తున్న కృషి అజరామరం. అనంత జిల్లాలోని వివిధ పురాతన కట్టడాల సంరక్షణ విషయంలో ఆయన చూపుతున్న చొరవ గురించి మననం చేస్తున్న క్రమంలో వందేళ్ళ చరిత్ర కలిగిన రాచానపల్లి బ్రిడ్జి సంరక్షణ గురించి విశేషంగా ప్రస్తావించాల్సిందే. మెద్రాస్ రెసిడెన్సి లోని బళ్లారి జిల్లా నుంచి అనంతపురం కు రాచానపల్లి మీదుగానే రాకపోకలు సాగించాలి. అప్పటి మెద్రాస్ గవర్నర్ లార్డ్ అమ్థిల్ అనంతపురం కు వస్తుండగా వర్షాలు బాగా పడటంతో వాగు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో అక్కడ వంతెన నిర్మించాలని అప్పటి గవర్నర్ సంకల్పించగా ఇంజనీర్ రాఘవన్ కాంక్రీట్ స్లాబ్ లేకుండా మట్టి ఇటుకలు, గార, సున్నంతో ఆర్చ్ తో సహా అత్యద్భుత ఆర్కిటెక్చర్ తో నిర్మించారు.

## రాచానపల్లి వంతెనకు.. పీస్ మెమోరీ హాల్ కు లింక్ ఏంటి..?

అనంతపురం పీస్ మెమోరియల్ హాల్, రాచానపల్లి వంతెనకు విడదీయలేని అనుబంధం ఉంది. ఎంతో చరిత్ర కలిగిన ఈ రెండు కట్టడాలను ఒకే ఇంజనీర్ అయినా రాఘవన్ నిర్మించడం.. పైగా ఆ రెండు కట్టడాలు ఒకే సారీ ప్రారంభం కావడం.. అత్యాధునిక ఇంజనీరింగ్ టెక్నాలజీతో నిర్మించడం విశేషం. వందేళ్లయిన ఈ రెండు కట్టడాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. రాచానపల్లి బ్రిడ్జి పైపైన కాస్త పెచ్చులూడినప్పటికీ.. ఇప్పటికి మన్నికగా ఉండడం విశేషమని డిస్కవర్ అనిల్ కుమార్ తెలిపారు.

## చారిత్రక చరిత్రను అనంత ప్రజలకు అందిస్తున్న డిస్కవర్ అనిల్ కుమార్ కు సర్వత్ర అభినందనలు..

చారిత్రక చరిత్రను అనంత ప్రజలకు తిరిగి అందిస్తున్న డిస్కవర్ అనిల్ కుమార్ కృషి పట్ల సర్వత్ర అభినందనలు వ్యక్తం అవుతున్నాయి. అనంతలోని చారిత్రక కట్టడాలను సంరక్షించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం.. అవసరమైన సందర్భాల్లో తన సొంత నిధులతో వాటిని సంరక్షించి తిరిగి అనంత పౌరులకు పునరుకితం చేస్తూ చరిత్రలో భద్రపరుస్తున్న డిస్కవర్ అనిల్ కుమార్ సేవలు ఎప్పటికీ అనంత ప్రజల హృదయాల్లో గుర్తుండిపోతాయనడంలో సందేహమే లేదు.

## వంతెనకు 100వ పుట్టినరోజు జరిపిన చారిత్రక ప్రియుడు..

2020 సంవత్సరంలో రాచనాపల్లి వంతెనను పునరుద్ధరించాలని సంకల్పించిన సమయంలో తనతో పాటు చిన్నపిల్లలయిన ఒక అమ్మాయి ఒక అబ్బాయి తొలి అడుగు వేశారని అనిల్ కుమార్ తెలిపారు. ఆ తర్వాత రాచనాపల్లి గ్రామస్తులు, డిస్కవర్ అనంతపురం వాలంటీర్లు ప్రోక్ లైనర్లతో వారం రోజులు శ్రమించగా బ్రిడ్జి కింద భాగాన్ని శుభ్రం చేయగలిగాం. ఈ క్రమంలోనే వంతెన శిలాఫలకం బయటపడడంతో ఆ తేదీని గమనించగా యాదృచ్ఛికంగా నవంబర్ 11వ తేదీన ప్రపంచ హెరిటేజ్ దినోత్సవం రోజునే ఆబ్రిడ్జి ప్రారంభమైందని.. సరిగ్గా 100వ సంవత్సరం కావడంతో ఎప్పుడు ఎక్కడ లేని విధంగా డిస్కవర్ అనిల్ కుమార్ వంతెనకు వందవ పుట్టినరోజు జరిపి అనంత ప్రజలకు పునర్కితం ఇచ్చారు.

రాచానపల్లి వంతెన పునరుద్ధరణకు ముందు



పునరుద్ధరణ తర్వాత



# పుట్టపర్తి మార్కెట్ యార్డు అభివృద్ధికి సహకారం అందించండి

## మంత్రి అచ్చెన్నాయుడును కోరిన పూల శివప్రసాద్
## సానుకూలంగా స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఆదివారం విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో పుట్టపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ పూల శివప్రసాద్ మంత్రి ఆచ్చెన్నాయుడు ను మర్యాద పూర్వకంగా కలిశారు. ?ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో ఉన్న పలు సమస్యల గురించి మంత్రికి వివరించారు. అలాగే, మార్కెట్ కమిటీ సమావేశంలో మార్కెట్ అభివృద్ధి పనులపై తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన రిజల్యూషన్ పత్రాలను శివప్రసాద్ మంత్రి అచ్చెన్నాయుడు కి అందజేశారు. వీలైనంత త్వరగా మార్కెటింగ్ కమిషనర్ ద్వారా అవసరమైన అనుమతులు విడుదల చేయిస్తానని మంత్రి చైర్మన్‌కు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మునుపటి ప్రభుత్వంలో మార్కెట్ కమిటీలు నిర్వీర్యం అయ్యాయని, వాటిని తిరిగి రైతుల అనుసంధాన కార్యక్రమాలలో బలపరచవలసిందిగా కోరారు. ?ఈ కార్యక్రమంలో పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పూల శివప్రసాద్ తో పాటు జనసేన నాయకులు ముత్యాల కరుణాకర్, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పింఛన్ల పంపిణీలో పాల్గొననున్న ఎమ్మెల్యే కందికుంట



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండల కేంద్రంలోని ఎన్టీఆర్ భరోసా సామాజిక పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరుకానున్నట్లు మండల అధికారులు తెలిపారు. ఉదయం 9 గంటలకు ఎన్ పి కుంట మండలం ధనియాని చెరువు పంచాయతీ గోవిందరాజులపల్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. అనంతరం గ్రామంలో ఆర్వో ప్లాంట్, 10 గంటలకు అంగన్వాడి భవనం ప్రారంభోత్సవం చేస్తారన్నారు. ధనియానిచెరువు అంగన్వాడి భవనము ప్రారంభం చేస్తారు. కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జులు, అనుబంధ సంఘాల తెలుగుదేశం నాయకులు, జనసేన , బీజేపీ ,కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని మండల నాయకులు కోరారు.

## శివాలయానికి నాగాభరణం అందజేత



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండ పై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారి సన్నిధానం ఆవరణలో శివాలయానికి ఆదివారం ఎబివిపి వాసుదేవా పంచలోహ నాగభరణం(నాగపడగ కవచం) అందజేశార ని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురు స్వామి తెలిపారు. శివుని మాలధారణ భక్తుడు,ఎబివిపి వాసుదేవా శివలింగా నికి పంచలోహ నాగభరణం మొక్కుబడిగా సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారని ఆయన తెలిపారు. 15వరోజు అయ్యప్ప భక్తులకు భిక్ష ఏర్పాటు మండల కేంద్రానికి సమీపంలో ఎం కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి సన్నిధానంలో ఆది వారం ఓడిచెరువు యువసైన్యం సహకారాలతో 495 మంది అయ్యప్పస్వామి మాలధారణ భక్తులకు అన్నదాన బిక్ష ఏర్పాటు చేశారని తెలిపారు.

## 108 లో ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆదివారం ఉదయం ముదిగుబ్బకు చెందిన రేష్మపురిటి నొప్పులతో బాధపడుతుండగా కదిరి ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో ఉన్న ఎయిట్ వాహనంలో ఆడబిడ్డను ప్రసవిం చినట్లు 108 సిబ్బంది తెలిపారు. ఆదివారం తెల్లవారుజాము నుండి రేష్మ పురిటి నొప్పులతో బాధపడుతుండగా గమనించిన వారి బంధువులు 108కు ఫోన్ చేయడం తో వారి కోరిక మేరకు కదిరి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువగా కావడంతో ప్రసవం చేయడం జరిగింద న్నారు. దీంతో తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు సిబ్బంది మల్లేష్, కే ఎన్ ఎస్ నాయక్ తెలిపారు. సకాలంలో స్పందించి సాయం అందించి తల్లి, బిడ్డ లను క్షేమంగా ఉంచిన సిబ్బందికి రేష్మ బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

## అగళి ఎస్సైగా శోభారాణి పదవీ బాధ్యతలు




**అగళి మేజర్ న్యూస్:** అగళి మండలానికి నూతన ఎస్సైగా శోభారాణి ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నెల రోజుల క్రితం అగళి ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన సుమన్ అన్నమయ్య జిల్లాకు బదిలీ పై వెళ్ళారు. నంద్యాల జిల్లా నుంచి శోభారాణి బదిలీపై ఇక్కడికి వచ్చారు .ఈ సందర్భంగా ఎస్సై శోభారాణి విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. గ్రామాలలో మట్కా పేకాట జూదం దొంగతనాలు గంజాయి విక్రయాలు తదితర వాటి జోలికి వెళ్ళకూడదని గ్రామంలో ఎవరైనా అల్లర్లు సృష్టించిన సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీటిపై ఏదైనా సమాచారం ఉంటే గ్రామ ప్రజలు పోలీస్ వారికి తెలియజేయాలని ఎస్సై శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా పదవిబాధ్యతలు స్వీకరించిన ఎస్సై శోభారాణి కి అగళి పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎస్సై శోభారాణి వెంట ఏఎస్ఐ శ్రీరాములు,కానిస్టేబుల్ శివ ఉమాశంకర్,వెంకటేశులు, రాజన్న తదితరులు ఉన్నారు.

# ఏ రంగంలో అయినా క్రమశిక్షణ చాలా అవసరం

**క్రీడల్లో ఓటమి రేపటి గెలుపుకు నాందిగా భావించాలి**

**అంతర్ జిల్లా జూడో పోటీల ముగింపు**

**కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**

**పరిటాల ట్రస్ట్ ద్వారా 600 మందికి టీ షర్టు పంపిణీ**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ ఏ రంగంలోనైనా క్రమశిక్షణ చాలా ముఖ్యమని అది లేకుండా ఎక్కడా రాణించలేమని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం రూరల్ మండలం చిగిచెర్ల గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి అండర్ -14, 19 బాల బాలికల 69వ అంతర్ జిల్లా జూడో ఛాంపియన్ షిప్ 2025 - 2026 పోటీలు ఆదివారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమంలో ధర్మవరం తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 13ఉమ్మడి జిల్లాలకు చెందిన వారు పాల్గొన్నారు. మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొన్న 600 మందికి పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా టీషర్టు అందజేశారు. ఈ పోటీల్లో బాలికల విభాగంలో అండర్-14, 19లో అనంతపురం వారు విజయం సాధించారు. బాలుర విభాగంలో అండర్ 14లో అనంతపురం, అండర్ 19 లో చిత్తూరు జిల్లాకు చెందినవారు విజయం సాధించారు. విజేతలకు పరిటాల శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ క్రీడాకారులు ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది ఇద్దర్ని అన్నారు. మిమ్మల్ని క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులతో పాటు కోచ్ లను ఎప్పటికీ మర్చిపోకూడదన్నారు. ఒకప్పుడు తాను కూడా కరాటేలో రాణించేవాడినని... అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా పోటీల్లో పాల్గొనలేకపోయానన్నారు. ఇప్పుడు ఓడిపోయిన వారు నిరాశ చెందవద్దని ప్రతి ఓటమి గెలుపుకు నాంది అన్నది మర్చిపో వద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాట మయ్య, ఓబిరెడ్డి, నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, గొట్లూరు సింగల్ విండో చైర్మన్ రామాంజనేయులు పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి విజయ సారథి ఏలుకుంట్ల రమణ, మల్లేనిపల్లి చంద్ర, అశోక్ మూర్తి జనసేన నేతలు సుధాకర్ రెడ్డి గోవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చేనేత, రైతు సమస్యలను పరిష్కరించండి

**- కాంగ్రెస్ నాయకుడు తుంపర్తి పరమేష్**



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గంలోని చేనేత, రైతు సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు తుంపర్తి పరమేష్ కాంగ్రెస్ జిల్లా నాయకులను కోరారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐసీసీ అబ్జర్వర్ అజయ్ సింగ్, పీసీసీ అబ్జర్వర్లు మాజీ ఎంపీ రాజ్యసభ తులసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, సత్యసాయి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఇనాయతుల్లా హాజరు అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం పలికి ధర్మవరం స్థానిక పరిస్థితులు, చేనేత సమస్యలు, రైతంగా సమస్యలు వివరించడం జరిగింది. అలాగే వారికి పార్టీ బలోపేతానికి ఆచరిస్తున్న విధానాలు, పార్టీ అనుబంధ సంఘాల ఏర్పాటుకు పార్టీ ప్రక్షాళన చేయాలనీ విన్నపించడం జరిగిందని వారి తెలిపారు. దానికి వారు సానుకూలంగా స్పందించి సహకరిస్తామని త్వరలోనే నూతన కార్యవర్గాలు ఏర్పడుతాయని భరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ నిసార్ మొహమ్మద్, కేకేసీ జిల్లా అధ్యక్షులు కాటమయ్య, యూత్ కాంగ్రెస్ అనిల్ కుమార్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారణ్య ఆవాస్ విద్యాలయంలో ఘనంగా మాతా పితలకు వందనం



హిందూపురం మేజర్ న్యూస్:- స్థానిక పట్టణంలో నినకంపల్లి లోని విద్యారణ్య అవాస విద్యాలయంలో ఆదివారం మాతా పిత లకు వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథులు గా జి. వి. జయప్రకాష్, కరె రమేష్ ,యం.యన్.లక్ష్మీనారాయణ, కె.యం.రత్నయ్య, వెంకటరాముడు, ప్రధానోపాధ్యాలు ఆనంద్, క్రిష్టప్ప, దేవాంగం శంకరప్ప, సత్యనారాయణ గుప్తా, కె. వి. గోవిందరాజులు, కె. ద్వారకానాథ్ ,శ్రీనివాసులు హాజరై ప్రసంగించారు. తొలత జ్యోతిప్రజ్వలన చేసి విద్యార్థులను తల్లితండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ మనది వేద భూమి ఖర్మభూమి ఖర్మ సిద్ధాంతం నిర్మితమైన ఈ దేశంలో సంస్కృతి సంప్రదాయాలకు నెలవు అన్నారు. పరాయి పాలనలో దేశ సంస్కృతి సంప్రదాయాలకు ముప్పు ఏర్పడిందని అందుకోసం 1974సరస్వతీ విద్యాపీఠం ఏర్పడి సదాచారం అనే మంచి పాఠ్యంశం తీసుకొని రావడం జరిగింది అన్నారు. సరస్వతీ విద్యా మందిరాలు విలువలతో కూడిన విద్య వల్ల సమాజనిర్మాణం పటిష్టంగా ఉంటుందన్నారు. విద్యార్థులు చిన్ననాటినుండే మంచి వాతావరణంలో పెరిగినట్లయితే మంచి దేశ పౌరులుగా రానించడానికి అవకాశం ఉందన్నారు. చెడు ప్రభావాలు చెడు సావాసలకు పోకుండా విద్యార్థుల తల్లి తండ్రులు వారి నడవడికకు మంచి మార్గాలు చూపవలసిన భాధ్యత ఉందన్నారు.

# సిపిఐ వంద వసంతాల వేడుకలకు తరలిరండి

**తాలూకా కార్యదర్శి గోపాల్**



కుందుర్పి, మేజర్ న్యూస్ : డిసెంబర్ 11వ తేదీ జిల్లా కేంద్రంలో జరిగే కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల వేడుకకు తరలిరావాలని పలువురు సీనియర్ సీపీఐ కుటుంబ సభ్యులను కళ్యాణదుర్గం తాలూకా సిపిఐ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో ఆదివారం ఆహ్వాన పత్రికలు అందించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 11న అనంతపురం లలిత కళాపరిషత్ లో మహోన్నతంగా జరిగే సిపిఐ 100వ సంవత్సరాల వేడుకలకు హాజరు కావాలని మండల కేంద్రంలో ప్రముఖ కమ్యూనిస్ట్ యోధులు పిఎస్ శర్మ, లక్ష్మన్న, సత్యనారాయణశాస్త్రి, నాగరాజు శాస్త్రిల కుటుంబ సభ్యులు గిరిజ, పార్వతమ్మ, నాగమనమ్మ, రామప్పలకు 100 వసంత వేడుకల ఆహ్వాన పత్రికలు అందించి వారిని ఆహ్వానిచారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి నరసింహులు, కుందుర్పి మండల సహాయ కార్యదర్శి రామదాసు, శెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు మహిళా సమాఖ్య నాయకురాలు కవిత, నాయకులు బొమ్మన్నలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి సర్వం సిద్ధం

**-హాజరు కానున్న ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ**

**టీడీపీ శ్రేణులకు మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి పిలుపు**



చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్ ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి చెన్నేకొత్తపల్లి మండలం సిద్ధమైంది. డిసెంబర్ 01, 2025, సోమవారం ఉదయం 9 గంటలకు, దామాజీపల్లి గ్రామంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడుతుందని మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి తెలిపారు. ఈ ముఖ్యమైన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని, లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్లను పంపిణీ చేయనున్నారు. సామాజిక భద్రతకు పెద్దపీట వేస్తూ దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పేరు మీద కొనసాగుతున్న ఈ భరోసా పథకం ద్వారా అనేక మంది నిరుపేదలు మరియు వృద్ధులు ప్రయోజనం పొందుతున్న విషయం తెలిసిందే. నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరుకావాలని కన్వీనర్ తెలిపారు.

# రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు జీవనజ్యోతి పాఠశాల విద్యార్థినులు



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ : నవంబర్ 8వ తేదీన కదిరి ఎస్ టి ఎస్ ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించిన సబ్ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ పోటీలకు జీవన్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన ఎల్. జ్ఞాపిక, ఎం. రేతు శ్రీ, పి. ప్రియ దీప్తి ఉత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల హెడ్ మిస్టర్ సిస్టర్ సుజాత తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంపికైన విద్యార్థినులు డిసెంబర్ 1 నుండి 2 వ తేది వరకు పల్నాడు జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో శ్రీ సత్యసాయి జిల్లా తరుపున పాల్గొంటారని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థినులను పాఠశాల హెడ్ మిస్ సిస్టర్ సుజాత కరస్పాండెంట్ సిస్టర్ రిన్సీ , ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్ పట్టణంలోనే ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్నటువంటి అభాగ్యులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ యొక్క సిగ్నేచర్ ప్రాజెక్ట్‌లో భాగంగా అన్న ప్రసాద వితరణ సేవా కార్యక్రమం చేసినట్లు తెలిపారు. ఈ మహత్తరమైన సేవా కార్యక్రమాన్ని అందరి చేతులమీదుగా విజయవంతంగా నిర్వహించేందుకు క్లబ్ సభ్యులందరూ పాల్గొని, తమ సహకారం అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. పెద్దలందరి ఆదరాభిమానాలు, సహకారం, స్ఫూర్తి, ప్రోత్సాహంతో ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేయుటకు నైతిక బలం ఇవ్వాలని కోరారు. ఈ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం దాతలు లక్ష్మయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు భార్గవి, పవన్ కుమార్, శ్రీధర్ రెడ్డి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లికి ఒప్పుకోలేదని యువకుడు ఆత్మహత్య

గోరంట్ల, మేజర్ న్యూస్ : తనకు పెళ్లి చేయాలని కోరడంతో ఇంకా చదువుకోవాలని కొంత సమయం కావాలని చెప్పడంతో మనస్థాపానికి గురైన యువకుడు ఆత్మహత్య పాల్పడిన సంఘటన గోరంట్ల మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రామచంద్ర తెలిపిన వివరాల మేరకు మండలంలోని రెడ్డి చెరువు పల్లి గ్రామానికి చెందిన ఉప్పర అనిల్ (19) అను యువకుడు సోమందేపల్లిలో మగ్గం వేసుకుంటూ నేత కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు,అయితే స్వగ్రామమైన రెడ్డి చెరువు పల్లికి వచ్చి ఈ నెల 24వ తేదీన వాళ్ల మేనమామ తో తన కుమార్తె నివ్వాలని పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. దీంతో చదువు ఇంకా ఉంది కొంత సమయం కావాలని సమాధానం ఇవ్వడంతో మనస్థాపానికి గురైన యువకుడు అనిల్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. హిందూపురంలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందినట్లు మీడియాకు తెలిపారు. దీంతో తల్లి నాగలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి

# పునర్ వైభవం తథ్యం

### పార్టీ పరిశీలకులు అజయ్ సింగ్, తులసిరెడ్డి, కమలమ్మ



**కదిరి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తప్పక వస్తుందని కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు అజయ్ సింగ్, తులసిరెడ్డి, కమలమ్మ అన్నారు. ఆదివారం కదిరిలో కాంగ్రెస్ పార్టీ కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ కే. ఎస్ .షానవాజ్ అధ్యక్షతన దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం కదిరిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ పరిశీలకులు, కర్ణాటక ఎమ్మెల్యే డాక్టర్ అజయ్ సింగ్, రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ,మాజీ శాసనసభ్యురాలు కమలమ్మ, సత్య సాయి జిల్లా అధ్యక్షులుఇనయతుల్లా, పుట్టపర్తి అసెంబ్లీ సమన్వయకర్త మధుసూదన్ రెడ్డి, హిందూపురం అసెంబ్లీ సమన్వయకర్త తదితరులు పాల్గొన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాయలసీమకు ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీ నిధులు ఇవ్వకుండా, విభజన చట్టంలోని అనేక అంశాలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు. రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు వైకాపా,టీడీపీ జనసేన, బిజెపి చేతిలో కీలుబొమ్మ లుగా మారి రాష్ట్ర శ్రేయస్సును మరిచి పోయాయన్నారు .వైకాపా, టీడీపీల పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప అయింది, రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని ,మద్యం ఏరులై పారుతోందని, జూదం విచ్చలవిడిగా సాగుతోందని ,రాష్ట్రంలో కక్ష రాజకీయాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో అటు కేంద్రంలో ,ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాల్సిన చారిత్రిక ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. అందుకోసం వచ్చే ఎన్నికల నాటికి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యక్రమాన్ని కాంగ్రెస్ అధిష్టాన వర్గం చేపట్టిందని అందులో భాగంగా జిల్లా కమిటీ ని బలోపేతం చేసే పనిలో భాగంగా సంఘటన శ్రీజన్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని వారన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కదిరి పట్టణ అధ్యక్షుడు అల్లాబకాష్, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జైనుల్లా, తనకల్లు మండల అధ్యక్షుడు పారేసు, నల్లచెరువు మండల అధ్యక్షుడు బాబు, కదిరి రూరల్ మండల అధ్యక్షుడు నాగేంద్ర, సుహేల్, పట్టణ మహిళా అధ్యక్షురాలు అమ్మజాన్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న కారు

### ప్రమాదంలో వృద్ధురాలు మృతి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాళ్ల అనంతపురం క్రాస్ వద్ద ఆదివారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొనడంతో ఈదులపల్లికి చెందిన రాములమ్మ(74). అనే వృద్ధురాలు మృతి చెందగా, ఆమె కుమా రుడు తీవ్ర గాయాల పాలయ్యారు. ఏఎస్ఐ బాబు నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఈదులపల్లికి చెందిన వృద్ధురాలు రాములమ్మ ఆమె కుమారుడు ఓబులేష్ తో కలిసి ద్విచక్ర వాహనంలో బిల్లంపల్లికి వెళుతుండగా, రాళ్ళ అనంతపురం క్రాస్ వద్ద ముదిగుబ్బ వైపు నుండి అనంత పురం వైపు వెళ్తున్న కారు వేగంగా ఢీ కొనడంతో తీవ్రగాయాల పాలై రాములమ్మ అక్కడికక్కడే మృతి చెందిందని, కుమా రుడు ఓబులేసుని చికిత్స నిమిత్తం బత్తులపల్లి ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ప్రైవేట్ పాఠశాలల డివిజన్ కమిటీ సర్వసభ్య సమావేశం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ షిరిడి సాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు ఆదివారం కదిరి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘం మొదటి సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గౌరవాధ్యక్షులు శ్రీనివాసులు, ముది గుబ్బ సింగారెడ్డి, అధ్యక్షులు పలవల అనిల్ కుమార్ రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా సివీఆర్వో కోటిరెడ్డి రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలల కరస్పాండెంట్ మిత్రులు ఐకమత్యంగా ఉండి మన ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకుందామని తెలియజేశారు. అలాగే కార్యక్రమంలో పాల్గొన్న కొంతమంది సభ్యులు అడిగిన సందేహాలకు క్లుప్తంగా సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. డాక్టర్ ఏ.పి.జె అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభా అవార్డ్-2025 అందుకొని మన సంఘానికి వన్నె తెచ్చి న అధ్యక్షులు పలవల పవన్ కుమార్ రెడ్డి ని సివీఆర్వో కోటిరెడ్డి రవిచంద్ర రెడ్డిని డివిజన్ సభ్యులు దుశ్శాలువతో ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి గీత, ఉపాధ్యక్షులు వనజా వాణి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ . బి కృష్ణ మూర్తి, ఉపా ధ్యక్షులు జాహ్నవి భాష, ఉపకార్యదర్శి విశ్వేశ్వర్ రెడ్డి, కదిరి డివిజన్ గౌరవాధ్యక్షులు సలీం భాష, అధ్యక్షులు సురేష్ కుమార్, సభ్యులు సాదిక్ భాష, కార్యదర్శి శంకర్ రెడ్డి, కోశాధికారి అలీమ్ భాష, అనంతపురం నగర వర్కింగ్ ప్రెసి డెంట్ జానకిరాములు, సభ్యులు, కరస్పాం డెంట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరం

**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని వాహనాల యజమానులకు, డ్రైవర్స్ కు రహదారి భద్రత అవగాహన కల్పనతో పాటు కదిరి ఎంవిఐ కార్యాలయం నందు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిం చారు. డి ఎస్ఎం వరప్రసాద్ మాట్లాడు తూ రహదారి సూచ నలు పాటిస్తూ.. ప్రమా దాలు జరగకుండా చూడాలని కోరారు.అలాగే వాహనాలను ఎలా కండిషన్ లో పెట్టుకుంటామో మన ఆరోగ్యాన్ని కూడా అలాగే కాపాడు కోవాలన్నారు.అలాగే పట్టణం లోని విజన్ ప్లస్ కంటి ఆసు పత్రి వారి సహకారం తొ స్థానిక రోటరీ క్లబ్ వారి సహకారంతో వాహనదారులందరికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ రాజేష్,రోటరీ క్లబ్ తరపున ప్రతినిధులు కిషోర్ కుమార్ రెడ్డి ,అనిల్ కుమార్ రెడ్డి, నామా రాఘవ, పి రాఘవ, జి రాజశేఖర్ రెడ్డి, రాజీవ్ ,మహేష్ రెడ్డి , విజన్ ప్లస్ హాస్పిటల్ ఆసుపత్రి వైద్యులు మాధవ రెడ్డి , జవహర్ బాషా , సిబ్బంది, స్థానిక లారీ, ఆటో, ఎల్ జి వి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు కృతజ్ఞతలు తెలిపిన చింతా శరత్ కుమార్ రెడ్డి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన చింతా శరత్ కుమార్ రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ని గండి కోటలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలి పారు.ఈ సందర్భంగా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు రాష్ట్ర స్థాయి బాధ్యత ఇవ్వడం ఎంతో గౌరవంగా భావిస్తు న్నాను. ఈ పదవికి న్యాయం చేస్తూ, గ్రామీణ స్థాయిలో బీజేపీ జెండా ఎగు రేలా కృషి చేస్తాను. పార్టీ సిద్ధాంతాలు, కార్యకలాపాలు ప్రజలకు చేరేలా కట్టుబడి పనిచేస్తాను," అని అన్నారు.అలాగే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు.రైతు సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధ్యతను నిర్వర్తిస్తానని వెల్లడించారు."రైతుల మధ్య, ప్రభుత్వం%-%పార్టీ మధ్య మనం ఒక బలమైన వారధిగా పనిచేస్తాం," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, ఓడిసి మండల అధ్యక్షుడు వీరాంజనేయులు, పుట్టపర్తి నగర్ అధ్యక్షుడు కళ్యాణ్ , పుట్టపర్తి అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కొత్తచెరువు అధ్య క్షులు గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## హిందుత్వం మతం కాదు..

# సనాతన ధర్మం



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** హిందుత్వం అనేది ఓ మతం కాదని, కొన్నివేల సంవత్స రాలుగా భారత ఉప ఖండంలో కొనసాగుతున్న విశిష్టమైన అత్యంత ప్రశస్తమైన సనాతన ధర్మమని, హిందుత్వ చైతన్యం, ఐక్యత కొనసాగడానికి ప్రతి ఒక్కరూ భాగస్వా ములు కావాలని ఆర్ఎస్ఎస్ విభాగ కార్యవాహక జగదీష్, ఎంపీపీఆదినారాయణ యాదవ్ అన్నారు. డిసెంబర్ 21న మండల కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్వహించనున్న హిందూ సమ్మేళన్ మహాసభ కార్యక్రమం రూపకల్పన, ప్రణాళికల నిమిత్తం స్థానిక కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అనుసరిస్తున్న ఆచారాలు, మతాలు రూపు దాల్చడానికి మునుపే భారత ఉప ఖండంలో హిందుత్వం అనే సనాతన ధర్మం విరిసిందన్నారు. అన్ని మతాలు, ఆచారాల ను గౌరవిస్తూ ప్రజలం దరూ సమానమనే భావన, ధర్మ పరిరక్షణ గేయంగా అనుసరిస్తు న్న విధానమే హిందుత్వ సనాతన ధర్మమని వారు పేర్కొ న్నారు. కాలాను గుణంగా జరిగిన మార్పుల కారణంగా హిందుత్వం ఒడిదు దుకులకు గురి అవుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గలిగిన హిందువుల ఐక్యత, చైతన్యం కల్పించడానికి, సనాతన ధర్మ మైన హిందుత్వ విధానాన్ని మరింతగా ముందుకు తీసుకుని వెళ్లడానికి హిందువులందరూ ఐక్యంగా కృషి చేయాలన్నారు. గడప లోపల అనుసరించేది మతం అని గడప దాటితే హిందువు లమని అందరూ గుర్తించాలన్నారు. భారతీయులందరూ హిందువులనే భావన కలిగి ఉండాలన్నారు. హిందుత్వాన్ని దెబ్బతీయడానికి ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయని నరేంద్ర మోడీ దేశ ప్రధాని అయిన నాటినుండి హిందుత్వ సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ హిందుత్వ పరిరక్షణ తమ బాధ్యతగా భావించాలన్నారు. హిందూ ధర్మపరిరక్షణ ఐక్యత కోసం నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనం లో అందరూ పాల్గొని విజయవంతం కావ డానికి కృషి చేయాల న్నారు. వీటి కోసం ప్రత్యేక గ్రామ కమిటీ లు ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. డిసెంబర్ 21న మండల కేంద్రంలో నిర్వహించే హిందూ మహా సమ్మేళనం విజయవంతం చేయడానికి ప్రతి ఇంటి నుండి కదలి రావాలన్నారు. అనంతరం మల్లేపల్లి, గుంజేపల్లి, మర్తాడు గ్రామాలలో హిందూ సమయంలో నిర్వ హించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, పొదరాళ్లపల్లి సర్పంచు నాగభూషణ, గాండ్లవారిపల్లి నారాయణ స్వామి, ఆర్ఎస్ఎస్ ప్రకాష్, పలు గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మద్దన్నగారిపల్లి దళితవాడకు చెందిన తెలుగుదేశం కార్యకర్త, ఐదో వార్డ్ మెంబర్ శివయ్య అనారోగ్య సమస్యలతో శనివారం మృతి చెందారు ఆదివారం మృతుడి కుటుంబాన్ని స్థానిక టిడిపి నాయకులు పరామర్శించి, అంత్య క్రియ నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, పంచాయతీ ఐదవ వార్డ్ మెంబర్గా శివయ్య ప్రజా సమస్యల పరిష్కారానికి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలందించారని, ఆయన లేని లోటు తీర్చలేనిదని మద్దన్నగారిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్నగాని నరసింహాయాదవ్ పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.

## రైతు సమస్యలు పట్టని

# కూటమి ప్రభుత్వం

**గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు**

**మద్దతు ధరతో కొనుగోలు చేయలేక ప్రభుత్వం కాలయాపన చేస్తుంది**

**- వైసీపీ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో ఎలగల వంక గ్రామంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక చాలా తీవ్రంగా నష్టపోతున్నారని, పండించిన పంట అమ్మడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు లేక వ్యాపారస్తులు చేతిలో తక్కువ ధరకు అమ్ముకోవడం జరుగుతుందన్నారు. గత పది రోజుల నుంచి ఏ పేపర్ చూసిన కూడా ప్రధాన సమస్య రైతు సమస్య అని, ఎందుకంటే రాష్ట్రంలో రైతులలో అశాంతి నెలకొందని, రైతాంగ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని, రైతుల కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయానికి ఏ పంట కూడా సరైన రేట్లు లేక రైతులకు పెట్టుబడులు రాక, ఒకవైపు తుపానులు, ఒకవైపు సరైన మార్కెట్ లేక వాతావరణ పరిస్థితులు సహకరించగా రైతుల అన్ని ప్రాంతాల్లో తీవ్ర నష్టపోతున్నారన్నారు. మొక్కజొన్న పంట మండలంలో విస్తృతంగా సాగు చేశారని దాదాపు లక్షల ఎకరాల సాగు చేశారని అలాగే 44 వేల హెక్టార్లలలో కంద పంట సాగు చేశారని, , వ్యాపారస్తులు మొక్క జొన్నలు మద్దతు ధర రూ.2400లు ఉంటే తక్కువ ధరకే ( రూ.1500లు నుంచి రూ.1700లు) వరకు కొనుగోలు చేస్తున్నారన్నారు. మండలంలో హంద్రీనీవా కాలువకు ఆనుకొని ఉన్నటువంటి రైతులు అరటి పంట పండిస్తున్నారని, అరటి పంట గత సంవత్సరం 25 వేల రూపాయలు ధర పలికిందని కానీ ఇప్పుడు క్వింటాలు రూ.6000లు కొనే పరిస్థితి లేదన్నారు. ఈ సంవత్సరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించలేదని, జగన్ ప్రభుత్వంలో 55లక్షల మంది రైతులకు ప్రభుత్వమే ప్రీమియం కట్టి ఇన్సూరెన్స్ చేసేదని, కూటమీ ప్రభుత్వంలో 19లక్షల మంది రైతులు మాత్రమే ప్రీమియం కట్టారని, ప్రీమియం కట్టలేక చాలామంది రైతులు నష్టపోతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రైతుకు సంవత్సరానికి 20,000 ఇస్తామన్నారని, రెండు సంవత్సరాలైనా పదివేల రూపాయలు మాత్రమే ఇచ్చారని, మిగిలిన 30,000 ఎగురు కొట్టారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతుల సమస్యలపై కళ్లు తెరవకపోతే తీవ్రంగా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రతినిధి వీరన్న సర్పంచ్ మారుతి, ఎంపీటీసీ సురేష్, కన్వీనర్ మచ్చుప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు శ్రీనివాసులు, శివలింగప్ప, తిమ్మారెడ్డి, సంతోష్ రెడ్డి, గొల్ల తిప్పేస్వామి, గొల్ల రామ్మూర్తి, వెంకట్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, కురుబ బసవరాజు, పాతన్న, పూలు ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# అమ్మల కన్నమ్మ పెద్దమ్మ..

**-అంబరాన్నంటిన పెద్దమ్మ ప్రతిష్ట సంబరం**

**- భారీ సంఖ్యలో బోనం మెత్తిన మహిళలు**



బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రేకులకుంట గ్రామం ఆదివారం నూతనంగా ప్రతిష్టించిన పెద్దమ్మకు గ్రామం మొత్తం మహిళలు బోనమెత్తి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు మాపై ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం తెల్లవారుజామునుండే ప్రత్యేక పూజలు కోసం అమ్మవారి మూల విరాట్ ను రంగురంగుల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామం మొత్తం డప్పు వాయిద్యాలతో పురవీధుల గుండా బోనం ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. గ్రామ దేవతకు నూతనంగా పది లక్షల వ్యయంతో పెద్దమ్మ తల్లి ప్రత్యేక కట్టను, మూల విరాట్ ను నూతనంగా ఏర్పాటు చేసి గ్రామం మొత్తం కన్నుల పండుగ నిర్వహించారు.



కులం మతం వర్గం బేధం లేకుండా గ్రామస్తులంతా కలిసికట్టుగా పెద్దమ్మ వారి బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువత గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం అనంతరం విరాళాలు ఇచ్చిన దాతలకు సాలు వాళ్లతో గ్రామ పెద్దలు సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## నెట్టికంటి ఆలయ అభివృద్ధి కోసం విరాళం అందజేత



గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం దాతలు ఆదివారం విరాళం అందజేశారు. అనంతపురం జిల్లా గుత్తి పట్టణానికి చెందిన కొత్తూరు మల్లికార్జున శెట్టి, కె. సులోచన దంపతులు ఆలయ అభివృద్ధికి గాను ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజుకి రూ.1,11,111/- ( ఒక్క లక్ష 11 వేల నూట పదకొండు రూపాయలు ) విరాళంగా అందజేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. అందరి సహకారంతో ఆలయం ఎంతో అభివృద్ధి చెందుతుందని దాతలు మరింత స్పందించి ఆలయానికి సహకారం అందించాలని ఆలయ అధికారులు కోరారు.

## ఘనంగా శ్రీ కనకదాసు జయంతి



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో శ్రీ కంతాపురం లో శ్రీ భక్త కనకదాసు జయంతి మహెూత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్ రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భక్త కనకదాసు తన అచంచలమైన భక్తి విశ్వాసాలతో భగవంతుని సత్కాచారం పొందిన గొప్ప కవి తన గానామృతంతో సమాజంలో మంచి ప్రభావం చూపిన కనకదాసు ఆరాధనీయుడని పేర్కొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో జ్యోతులతో ఊరేగింపుగా కనకదాసు ప్రతిమతో ప్రత్యేక ఆకర్షణగా రథం ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే గారి వ్యక్తి గత కార్యదర్శి బాలాజీ, పట్టణ అధ్యక్షుల వెంకటేష్, కురభ రాష్ట్ర డైరెక్టర్ పరిమళ వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ బేవనహల్లి ఆనంద్ ఐ టిడిపి జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు మంగేష్, కదిరప్ప, చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకటేష్, పెద్ద మహిళలు, యువకులు ఎత్తున పాల్గొన్నారు.

# వ్యవసాయంపై విరక్తి చెంది..

## ఉద్యోగం రాక బోయ ఆనంద్ ఆత్మహత్య

## - డిఎస్పి రవిబాబు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : బ్రహ్మసముద్రం మండలం ఎనకల్లు గ్రామానికి చెందిన బోయ ఆనంద్ ఈ నెల 21వ తేదీన వ్యవసాయంపై విరక్తి చెంది ఉద్యోగం రాక ఆత్మహత్య చేసుకున్నట్లు డిఎస్పి రవిబాబు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. డీఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో డిఎస్పి రవిబాబు మాట్లాడుతూ వ్యవసాయం ఇష్టం లేక, ఉద్యోగం రాక బోయ ఆనంద్ ఆత్మహత్య చేసుకున్నట్లు డిఎస్పి పేర్కొన్నారు. ఈ నెల 21వ తేదీన రాయదుర్గం రోడ్ లో పెట్రోల్ బంకు వెనక ఆత్మహత్యకు పాల్పడినట్లు డిఎస్పి పేర్కొన్నారు. వారి రక్త బంధువుల సమక్షంలో శవ పంచనామ, చేయించామని, అందులో ఎలాంటి అనుమానాలు లేవన్నారు. అయితే ఈ నెల 24వ తేదీన బోయ ఆనంద్ మృతుని తల్లిదండ్రులు బోయ వెంకటేశులు, బోయ వెంకటలక్ష్మి, నా కుమారుని మృతికి 9మందిపై పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారన్నారు. మృతిని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బోయ ఆనంద్ కేసును దర్యాప్తు చేస్తున్నామని డిఎస్పి చెప్పారు. ఎక్కడ కూడా ప్రత్యక్ష సాక్షులు లేవని, మీ దగ్గర ఎలాంటి ఆధారాలు ఉంటే మాకు ఇవ్వాలని డిఎస్పీ పేర్కొన్నారు. బోయ ఆనంద్ మృతి పై ఫైనల్ రిపోర్ట్ రాలేదన్నారు. బోయ ఆనంద్ కేసును దర్యాప్తు చేస్తున్నామని, ఏ పార్టీ నాయకులు ఆనంద్ కేసులో జోక్యం చేసుకోరాదని డిఎస్పీ పేర్కొన్నారు. నిజానిజాలు విచారిస్తామని మీడియా సమావేశంలో డిఎస్పి పేర్కొన్నారు.

## వైసిపి కోటి సంతకాల కార్యక్రమం ఒక పెద్ద డ్రామా

**-సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**- 27 మందికి రూ.17.50 లక్షల సాయం మంజూరు**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో మెడికల్ కళాశాలల నిర్మాణానికి వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం ఒక పెద్ద డ్రామా అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. మొత్తం 27మందికి రూ.17.50లక్షలు (ఎల్ఓసి తో పాటు) మంజూరు కాగా వారిలో 19మందికి 12లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కష్ట కాలంలో తమకు ఇంత పెద్ద ఎత్తున సహాయం చేస్తున్నారని లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేదవానికి వైద్యం అందాలని ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవలను మరింత విస్తృతం చేసేందుకు తాజాగా చర్యలు చేపట్టిందని వివరించారు. మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో పూర్తిచేసి అన్ని వర్గాలకు వైద్యం వైద్య విద్య అందించాలని చూస్తోందన్నారు. కానీ వైసీపీ దీనిపై కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలో ఉండగా మెడికల్ కళాశాలలో పూర్తి చేయకుండా ఇప్పుడు ప్రభుత్వానికి అడ్డుపడుతున్నారన్నారు. ప్రజలు ఇలాంటి వాటిని నమ్మబోరని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం

**- లయన్స్ క్లబ్ కమిటీ**




ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా లక్ష్యము అని లైన్స్ క్లబ్ కమిటీ వారు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శాస్త్ర చికిత్స శిబిరమును నిర్వహించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు, కార్యదర్శి నాగేంద్ర, కోశాధికారి వెంకటేష్ కుమార్, లయన్స్ జోనల్ చైర్మన్ వేణుగోపాల్ ఆచార్యులు మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతోనే కంటి వైద్య చికిత్స శిబిరాలు విజయవంతం అవుతున్నాయని తెలుపుతూ దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో 55 మంది కంటి రోగులు పాల్గొనగా అందులో డాక్టర్లచే కంటి పరీక్షలు చేయించిన అనంతరం 30మంది మాత్రమే ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. కంటి చూపు క్యాంపు దాతగా కోసే రామలక్ష్మమ్మ, కీర్తిశేషులు, జ్ఞాపకార్థం కుమారుడు గోషే రాధాకృష్ణ వారి కుటుంబ సభ్యుల దాతగా వ్యవహరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ దాస్, పల్లెం వేణుగోపాల్, వెంకటస్వామి, పార్థసారథి పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన వైసీపీ నాయకులు

కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి కళ్యాణదుర్గం సమన్వయకర్త మాజీ ఎంపీ తలారి రంగయ్య, వైసీపీ నాయకులు ఉమామహేశ్వర్ నాయుడులు హాజరయ్యారు. మండల కేంద్రంలోని ఫాదర్ పేర్రర్ కళ్యాణ మండపంలో కుందుర్పి మాజీ జడ్పిటిసి రాజగోపాల్ వారి అన్న కూతురు మూర్తమ్మ, మారుతి దంపతుల వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుందుర్పి శెట్టూరు, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం మండలాల వైసీపీ మండల కన్వీనర్లు హనుమంతరాయుడు, ఎమ్మెస్ రాయుడు, పగడ్లబండ చంద్రశేఖర్, గోళ్ళసూరి, తాలూకా మహిళా నాయకురాలు నాగలక్ష్మి, ఎంపీపీ కమలా నాగరాజు, మాజీ జెడ్పిటీసీ రాజగోపాల్, ఎస్సీసెల్ నాయకులు అన్వేష్, లింగప్పవన్నూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఉన్నం..!



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్:-మండలం పరిధిలో ని పాపంపల్లి గ్రామానికి చెందిన రాయపాటి నీలకంఠప్ప నూతన గృహప్రవేశానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న మెట్టు




కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్ మండల పరిధిలో ఉదేగోళం గ్రామం వాస్తవ్యులు ఆంజనేయ కుమారుడు వన్నూరుస్వామి లీలావతిల వివాహ కార్యక్రమానికి 43ఉడేగోలం గ్రామం వరుడు గృహము నందు పాల్గొని నూతన వదువరులను వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న, వైసీపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఉషారాణి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, కేశవరెడ్డి, కన్వీనర్ పార్టీ బ్రహ్మానందరెడ్డి, వేమన్న తదితరులు పాల్గొన్నారు.

# బోయ ఓబులప్పకు నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య

**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బోయ ఓబులప్ప ఆకస్మిక మరణం చెందడంతో సమాచారం తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య ఓబులప్ప భౌతిక దేహానికి ఇవ్వాలని ఓబులప్ప భౌతిక దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ చాపరి గ్రామానికి చెందిన బోయ ఓబులప్ప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో అంకితభావంతో పనిచేశారని, తన మరణం నన్ను కలచి వేసిందన్నారు. అనంతరం ఓబులప్ప కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని మాజీ ఎంపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్టు నారాయణ, బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ చంద్రశేఖర్, బోరంపల్లి రాంరెడ్డి, యనమల దొడ్డి సర్పంచ్ విజయ్ కుమార్, చాపరి సర్పంచ్ హనుమంతప్ప, శ్రీరాములు, ఉపేంద్ర, షేక్షావలి, దివాకర్, రాజప్ప, కుమ్మరి తిమ్మప్ప పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



## సోమిశెట్టి సరళకు జయసిందూర్ బెస్ట్ సింగర్ అవార్డ్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : డిజిటల్ ప్రపంచంలో యూ ట్యూబ్ వేదికగా జయసిందూర్ ఎంటర్టైన్మెంట్ సంస్థ వారి ప్రభంజన ప్రయాణం మొదల య్యి 35 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నవంబర్ 30వ తేదీన మదనపల్లెలో శ్రీదేవి గార్డెన్స్ లో జరిగిన వేడుకల్లో ఆ సంస్థ లో కళాకారులు, రచయి తలు, గాయకులు ప్రతిభను గుర్తిస్తూ పురస్కారాలు అందిం చారు. అలాగే సంస్థ పేరుపై వెబ్సైటు ను, యాప్ ను ప్రముఖ గాయకులు శ్రీ రాము చేత లాంచ్ చెయ్యటం జరిగినది. ఈ సందర్భంగా ధర్మవరంకు చెందిన ప్రముఖ జానపద గాయని సోమిశెట్టి సరళ కూడా ప్రత్యేక ఆహ్వానం అందుకున్నారు. ఈ వేదికపై తన హిట్ ఆల్బమ్ అయిన " కోడిబాయేలచ్చుమ్మ" పాటను పాడి ప్రేక్షకుల అభినందనలు అందుకున్నారు. అలాగే ఉత్తమ గాయని పురస్కారం ప్రముఖ గాయకులు శ్రీ రామ చేతులపై అందుకున్నారు. ఈ సందర్భంగా సరళ మాట్లాడుతూ జయసిందూర్ సంస్థతో గల అనుబంధం గుర్తు చేస్తూ తెలుగు జానపద సంగీతాన్ని, భక్తి సంగీతాన్నీ కూడా దశ దశల వ్యాప్తి చెయ్యడానికి సంస్థ వ్యవస్థాపకుడు రాజేశ్వరరావు కృషిని కొనియాడారు. ఈ సంస్థలో భాగమైన 25 చానల్స్ లో సరళ జానపదం, భక్తి గీతాలాపనలతో పాటుగా రచనలు, కొనసాగిస్తున్నది తెలిపారు.

## ఎన్ఎంఎంఎస్ 2025 మాదిరి పరీక్ష నిర్వహణ





ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పిఎం శ్రీ మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్ సంజయ్ నగర్ నందు స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఏ. రెడ్డి విటల్ యు.ఎస్.ఏ. ,వి. జయచంద్రారెడ్డి యూ.ఎస్.ఏ. వారి సహకారంతో ఎన్ఎంఎంఎస్ మాదిరి పరీక్షను నిర్వహించడం జరిగింది . ఈ పరీక్షలో సుమారుగా ధర్మవరం సంజయ్ నగర్ మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్,బి ఎస్ ఆర్ బాయ్స్, కొత్తపేట మున్సిపల్ గర్ల్స్ హై స్కూల్, శాంతినగర్ మున్సిపల్ హై స్కూల్, శివానగర్ మున్సిపల్ హై స్కూల్, మోడల్ స్కూల్స్ కు చెందిన విద్యార్థిని విద్యార్థులు దాదాపుగా 250 మంది పాల్గొనడం జరిగింది. ఈ పరీక్ష నిర్వహణలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి %జ%.జ్యోతిలక్ష్మి గారు, జిల్లా స్కూల్ అసిస్టెంట్ అధ్యక్షులు శ్రీ అన్నం సుధాకర్ గారు పాల్గొని ఈ పరీక్ష వలన విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టి మెయిన్ ఎగ్జామ్ లో విజయం సాధించిన వారు సంవత్సరానికి 12,000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు 48000 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు.పరీక్ష విజయవంతమైన నిర్వహణలో కె ఉమాపతి మేరీ వర కుమారి ,, శ్రీ బిల్లే భాస్కరయ్య సార్ రాజేశ్వరరావు , కే ఉమామహేశ్వర ప్రసాద్ ,టి శ్రీనివాసులుటి నారాయణస్వామి విశ్వనాథ్ మురళీకృష్ణ రామకృష్ణ నాయక్ బండి సేతు మాధవ్, ఆకాశం సందీప్ సహకారం అందించారు.

## రేపు కెంకెరలో 13వ హనుమ జయంతి జ్యోతుల ఉత్సవం



అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 30: మండల పరిధిలో కెంకెర గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ దేవస్థానం నందు 13వ సంవత్సర హనుమ జయంతి మరియు జ్యోతుల మహోత్సవ కార్యక్రమం మంగళవారం 2వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలకు జ్యోతులోత్సవ మరియు అన్నదాన కార్యక్రమం ప్రారంభమవుతాయని ఈ కార్యక్రమం కేకేఆర్ లయన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కెంకెర భరత్ రెడ్డి తెలియజేశారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవుని ఆశీర్వాదంతో హనుమాన్ జయంతి పండగ విజయవంతంగా పూర్తి కావాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. హనుమాన్ జయంతి కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కెంకెర భరత్ రెడ్డి కోరారు.

# ఆర్థిక బకాయిల చెల్లింపు విధానంను ప్రకటించాలి

## ఎస్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి




**కదిరి, మేజర్ న్యూస్:** ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల చెల్లింపు విధానంను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఎస్.టి.యు శ్రీ సత్య సాయి జిల్లా 79వ వార్షిక కౌన్సిల్ సమావేశం పట్టణం లోని బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు గజ్జల హరి ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 18 నెలల కాలం పూర్తి అయింది. ఏ ఒక్క సమస్యపై స్పష్టమైన హామీ ఇవ్వడం లేదన్నారు. ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నిర్వహించాలని సుప్రీంకోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని గతంలో ఇచ్చిన జీవో నెంబర్ 51 కట్టుబడి ఉండాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే అసెస్మెంట్ పుస్తకాలు, సిలబస్ కు సంబంధం లేకుండా ప్రశ్నాపత్రాల రూప కల్పన, ఉమ్మడి సర్వీస్ రూల్స్ పరిష్కారానికి చొరవ చూపే సమయం ఆసన్నమైందన్నారు. నెలవారి పదోన్నతులు, హై స్కూల్ ప్లస్ లో ఖాళీల భర్తీ చేయడం, జూన్ లో బదిలీ పొందిన ఉపాధ్యాయులందరినీ పాత పాఠశాలల నుండి రిలీవ్ చేసి వారి స్థానంలో విద్యా వాలంటీర్లు నియామకం చేపట్టడం, వివిధ అనారోగ్య, ప్రమాదాల కారణాలతో మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు సత్వరం చేపట్టడానికి వీలుగా నిబంధనలను సవరించాలని, పాఠశాల సమయాన్ని ఉపాధ్యాయుడికి పూర్తిగా బోధన అభ్యసన ప్రక్రియలకు పరిమితం చేయాలని, డీఎస్సీ 2003 ఉపాధ్యాయులందరికీ మెమో 57 ప్రకారం పాత పెన్షన్ విధానంలోకి తీసుకు వచ్చేలా ముఖ్యమంత్రితో చర్చించి సత్వర న్యాయం చేసేలా జోక్యం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో ఎన్నికల అధికారి ఏ. శివారెడ్డి, పరిశీలకులు యస్. రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు జి.రామమోహన్, సీనియర్ నాయకులు బిఎన్ ప్రసాద్, జిల్లా ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు గోపాల్ నాయక్, జయకృష్ణ, జవహర్, జిల్లా కార్య వర్గ సభ్యులు, మండల శాఖల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# మన్ కి బాత్‌ను వీక్షించిన బిజెపి నాయకులు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చిలమత్తూరు లోని బిజెపి సీనియర్ నాయకులు పూజారి అప్పన్న స్వగృహం నందు ఆదివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాని సందేశాన్ని ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని నాయ కులు పేర్కొనడం పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలమత్తూరు మండల బిజెపి అధ్యక్షుడు పి. శ్రీనివాసులు, పూజారి హంపన్న , గిరిజమ్మ, హసీనా బేగం, ఆజ్మతుల్లా, మండల్ ప్రధాన కార్యదర్శి చౌలూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ కంపెనీ బాధితులు..

# ఈనెల 3న చలో విజయవాడ




**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో అగ్రిగోల్డ్ కంపెనీ బాధి తుల ఆవేదనా యాత్ర -ఆవేదనా దీక్షలకు బాధితులందరూ తరలిరావాలని బాధి తుల ఆధ్వ ర్యంలో విజయవాడలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిం చనున్నట్లు అసోసి యేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 3వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు విజయ వాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ధర్నాచౌక్ వరకు "అగ్రిగోల్డ్ కంపెనీ బాధితుల ఆవేదనా యాత్ర - ఆవేదనా దీక్షలు"జరుగుతున్నాయని ప్రతి ఒక్క అగ్రిగోల్డ్ బాధితులు అందరూ తప్పక హాజరై జయప్రదం చేయాలని అసోసియేషన్ గాండ్లపెంట మండల కార్యదర్శి షేక్ షమీవుల్లా పిలుపునిచ్చారు. అగ్రిగోల్డ్ బాధితుల నియోజకవర్గ అధ్య క్షులు హాజీ అత్తార్ మహబూబ్ బాషా మాట్లాడుతూ అగ్రిగోల్డ్ కంపెనీ వివిధ పథకాల పేరిట నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆశచూపి ప్రజల చేత డిపాజిట్ల ద్వారా డబ్బులు కట్టించుకొని, తిరిగి సమయానికి చెల్లింపులుచేయక, కంపెనీ బోర్డు తిప్పేసి దాదాపు 11 సంవత్సరాలయిందని, రాష్ట్రం లో దాదాపు19 లక్షల మంది నుండి నాలుగువేల కోట్ల రూపాయల కు పైగా బకాయివున్నదని తెలిపారు. కస్టమర్ల ఒత్తిడి తట్టుకోలేక చాలా మంది ఏజెంట్లు తమ స్వంత ఆస్తులు, బంగారు ఆభరణాలు అమ్మి ఖాతాదారులకు డబ్బులు చెల్లించినా రని, అవమానము తట్టుకోలేక 600 మందికి పైగా ఆత్మ హత్యలు కూడా చేసుకున్నారని తెలి పారు. ఎంతో మంది ఏజెంట్లు తమ సొంత ఊర్లు వదిలి ఇతర ప్రదేశాలకు వెళ్లాల్సివచ్చిందన్నారు. అగ్రిగోల్డ్ బాధితులందరూ కలిసి 'అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 'గా ఏర్పడి 11 సంవ త్సరాల నుండి సుదీర్ఘ పోరాటాలు చేసిన ఫలితంగా కొంత మేర పది వేలు, ఇరవై వేల రూపాయల లోపు డిపాజిట్ దారులకు చెల్లింపులు జరిగా యని ఆత్మహత్యలు చేసుకున్న 142 మంది కుటుం బాలను 5 లక్షల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రభుత్వాల నుండి ఇప్పించిన ఘనత మన 'అగ్రిగోల్డ్ కస్టమర్స్ %డ% ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ' కే దక్కుతుం దన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రచురించి, మన తెలుగుదేశం ప్రభు త్వం ఏర్పడిన తర్వాత అగ్రిగోల్డ్ బాధితులను తప్పకుండా ఆదుకుం టామని, ఆస్తులు అమ్మి ప్రతి ఒక్క బాధితునికి పూర్తి మొత్తాలను చెల్లి స్తామని" చెప్పినారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 2 సంవత్సరాలు కావస్తున్నా ఇంతవ రకు ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. ఈ నేపథ్యం లో డిసెంబరు 3వ తేదీన అగ్రిగోల్డ్ బాధితుల ఆవేదనను ప్రభుత్వ అధిపతు లకు తెలియజే యాలని, మనకు న్యాయం చేకూర్చాలని, వీలయినంత తొందరలో డబ్బులు చెల్లించే ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరు విజయవాడకు తరలి రావాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపు నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు వెంకటేష్, ఉప కార్యదర్శి కరీమున్నిసా, ట్రెజరర్ జి. నాగభూషణ, షేక్ మన్సూర్, సమద్, బీబిజాన్ తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 30:** మండల కేంద్రంలోని స్థానిక మీసేవ నిర్వాహకులు నిరంజన్ వారి శ్రీ సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమానికి మరియు ఉదగూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రాజప్ప కుమార్తె వివాహ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి మరియు మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్ప, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మారుతి ప్రసాద్, జయకుమార్, డైరెక్టర్ దాదు, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, కో కన్వీనర్ చెన్నప్ప, మాజీ సర్పంచ్ లు శకునప్ప, ప్రకాష్, నిద్ర గట్టా హనుమంతరాయ, హల్కూరు సీనప్ప, మద్దనుకుంట రఘు, ఆనంద్, మాజీ డీలర్ చిట్నడుకు నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు రవికుమార్, ఎర్రగుంటప్ప, ప్రభాకర్, రంగారెడ్డి, గిరీష్, గౌడ్ రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పట్ల పోరాడుతా



**లేపాక్షి మేజర్ న్యూస్:** మండల పరిధిలోగల మానేపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు జయ కృష్ణాను సత్యసాయి జిల్లా ఎస్ టి యు ఏపీ ఉపాధ్యాయ సంఘంలో ఆర్థిక కార్యదర్శిగా సంఘం సభ్యులు ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పట్ల పోరాడుతానని జై కృష్ణ పేరుకొన్నారు ఉపాధ్యాయులకు రావలసిన డిఏ, పిఆర్సి, టెట్ వంటి వివిధ సమస్యల పట్ల పోరాడి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని పేర్కొన్నారు.






# కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ

**మడకశిర, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలోని కుప్పం, గుడిపల్లి, శాంతిపురం మండలాలను ఆదివారం రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వక్కలిగా కులస్తులను కలిసి అక్కడి వారి సమస్యలు, సామాజిక, స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.. అనంతరం కుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా ముఖ్య నాయకులతో ఆయన కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అదేవిధంగా సామాజిక పరిస్థితులపై నాయకులతో ఆయన చర్చించారు. అనంతరం ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం నాయుడు ను రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సెరికల్చర్ డైరెక్టర్ హేమంబార్ గౌడ్, తాలూకా సంఘం వక్కలిగా సంఘం అధ్యక్షులు అశోక్ , రెస్కో డైరెక్టర్ చలపతి, చిత్తూరు జిల్లా వక్కలిగా సాధికార కన్వీనర్ సుబ్రహ్మణ్యం, మేఘనాదం, ఎక్స్ ఎంపీపీ బాలచందర్, వేణు, బాలు, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ తైక్వాండో పోటీల్లో

# కొడిమి గ్రామ పంచాయతీ కార్యదర్శికి కాంస్యం

### - అభినందించిన డిపిఓ, ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మక జాతీయ టైక్వాండో ఛాంపియన్షిప్ 2025 పోటీలు ఉత్తర ప్రదేశ్ రాయబరేలిలో ఇటీవల విజయవంతంగా జరిగాయి. ఈ పోటీల్లో అనంతపురం జిల్లా అనంతపురం రూరల్ మండలం కొడిమి గ్రామపంచాయతీ కార్యదర్శి సి సురేంద్ర విశేష ప్రతిభ కనబరిచి కాంస్య పథకాన్ని సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా పథకంను సాధించిన పంచాయతీ కార్యదర్శి సురేంద్రను డిపిఓ నాగరాజు నాయుడు శనివారం తన చాంబర్లో శాలువా కప్పి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో రాణించాలని సూచించారు. అభినందించిన వారిలో రూరల్ ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవోలు వెంకట్ నాయుడు, అశోక్, దామోదర్ రెడ్డి, హిదయతుల్లా, కామారుపల్లి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ లు ఉన్నారు.

## పి.నాగిరెడ్డిపల్లి అంబేద్కర్ కాలనీలో

# అభివృద్ధి కార్యక్రమాలు..











**కూడేరు మేజర్ న్యూస్:-** కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి నాగిరెడ్డిపల్లి గ్రామం అంబేద్కర్ కాలనీ యందు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆశీస్సులతో అంబేద్కర్ కాలనీ యందు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పయ్యావుల బ్రదర్స్ కాలనీ యందు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని. తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు మీనుగ హరి విలేకరుల సమావేశంలో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో అంబేద్కర్ కాలనీలో తాతల నాటి కాలంలో వెలిసిన ముత్యాలమ్మ గ్రామ దేవత దేవాలయమును శిథిలా వ్యవస్థలో ఉన్న ఆలయమును అభివృద్ధి చేశారు. అలాగే సిసి రోడ్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. గర్భగుడి పైకప్పు పైన స్లాపింగ్, ఫ్లోరింగ్, గుడికి రంగులు వేయించి ఆలయ ప్రాంతం పరిశుభ్రంగా చేయడం జరిగింది. అలాగే నాగిరెడ్డిపల్లి గ్రామానికి గ్రామ దేవత అయిన ముఖ్య దేవత కుంటేమ్మ దేవాలయము నుండి, అంబేద్కర్ కాలనీ ప్రజల స్మశానంకు నీరు పైపులైనుస్మశానం అంతయు కంపచెట్లుతొలగించడం,స్మశానంకు వెళ్లే రహదారి వెడల్పు పనులు చేయడం జరిగిందని ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ పయ్యావుల బ్రదర్స్ ఆశీస్సులతో అభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగాయని తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలనుచూసిఅంబేద్కర్ కాలనీ ప్రజలు పయ్యావుల సోదరులకు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి ఎంతో రుణపడి ఉంటాము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు. ఎం విజయభాస్కర్, ఎం.వెంకటరాముడు, అంకె రామాంజనేయులు,రాజశేఖర్, రవి, శ్రీనివాసులు, వేణు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా వైసిపి యువ నేత జన్మదిన వేడుకలు



**మడకశిర, మేజర్ న్యూస్:** వైసిపి యువ నేత ఫణి యాదవ్ జన్మదిన వేడుకలను వైస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి స్వగృహం వద్ద ఆదివారం యువకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫణి యాదవ్ ను వారు సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువకులు కేక్ కట్ చేసి యువనేత పని యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవిశేఖర్ రెడ్డి ,గుడిబండ జడ్పిటిసి భూతరాజు, పట్టణ ఉపాధ్యక్షుడు మధు, జిల్లడ గుంట మనోహర్, పత్తికుంట విశ్వనాథ్ గౌడ్, స్నేహితులు మరియు వై.సి.పి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్లు



**గుడిబండ మేజర్ న్యూస్ :-** గుడిబండ నుంచి మందలపల్లి రోళ్ళ పోయే రహదారి లో చాలా గుంతలుగా ఉన్న రోడ్డు ను పలారం సమీపం లో ఉన్న గుంత పూడ్చి ఆటో డ్రైవర్లు మానవత్వం చాటుకున్నారు

## రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న రామప్ప నాయక్



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాకెట్ల తాండ గ్రామానికి చెందిన గర్భిణి తిప్పమ్మ బాయి భర్త గోలు నాయక్) కు అత్యవసరంగా 'బి పాజిటివ్' అవసరం కాగా... సమాచారం తెలుసుకున్న జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు రామప్ప నాయక్ తనది కూడా బి పాజిటివ్ రక్తం కావడంతో ఆదివారం ఆసుపత్రికి వెళ్లి గొప్ప మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తదానం చేసి, ఆమెకు తక్షణ వైద్య సహాయం అందేలా సహకరించారు.తిప్పమ్మ బాయి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. రామప్ప నాయక్ మాట్లాడుతూ మానవ సేవకు, ప్రజల సంక్షేమానికి జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందనీ, అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఒక తల్లి ప్రాణాలు కాపాడటం అనేది మా బాధ్యతగా భావిస్తున్నానని రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు.

## ఘనంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ జన్మదిన వేడుకలు...



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ :-** పట్టణంలోని స్థానిక ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం లో ఆదివారం ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్, కోశాధికారి అబ్దుల్ వాహబ్ బద్రీనాథ్,ఓబులేసు, తిప్పేస్వామి, చిరంజీవి, మహేష్, సన్నీ, ఎర్రిస్వామి,లక్ష్మన్న, అశోక్, రాము, జగదీశ్, వీరభద్ర, మురళి, వెంకటేశులు మిత్రులు, శ్రేయోభిలాషుల మధ్య కేక్ కట్ చేశారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాల్లో తన వంతు పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతున్న సురేష్ కి మిత్రులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు...ఈ వేడుకల్లో మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు సేకరణ



**కూడేరు మేజర్:-** కూడేరు మండలం ఇప్పేరు గ్రామ పంచాయతీ నాగిరెడ్డి పల్లి పరిధిలో బీసీ సెల్ మండల అధ్యక్షులు దామెరళ్ల సుబ్బయ్య అధ్యక్షతన మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు మరియు రచ్చ బండ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి .ముఖ్య అతిథిలుగా మండల ఎంపీపీ యం నారాయణ రెడ్డి పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి ముద్దలాపురం ధనుంజయ యూత్ కన్వీనర్ కేశన్న మరియు మాజీ మండల కన్వీనర్ కురుబ రామచంద్ర కమ్మూరు సర్పంచ్ రంగారెడ్డి హాజరు అయినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం భవిష్యత్తులో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేశారు.

## ఎస్సీ,ఎస్టీ ఇన్‌సర్వీస్ టీచర్లకు బిఈడి కోర్సు చదువుకునే అవకాశం కల్పించాలి

- మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు ఎంఈఎఫ్ నాయకుల విజ్ఞప్తి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాలో 70 మంది ఇన్‌సర్వీస్ ఎస్సీ,ఎస్టీ టీచర్లకు బిఈడి కోర్సు చదువుకునే అవకాశం కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజుకు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎస్సీ,ఎస్టీ టీచర్లకు బిఈడి చేసుకునే అవకాశం కల్పిస్తుందని, అయితే ఇన్ సర్వీసులో బిఈడి కోర్సు చదవడానికి ధరఖాస్తు చేసుకునే సమయంలో విద్యాశాఖ నుండి ముందస్తు అనుమతి తీసుకోలేదనే కారణంతో రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్, డైరెక్టర్ 70 మంది ధరఖాస్తులను అనుమతి నిరాకరించారన్నారు. ఎస్సీ,ఎస్టీ టీచర్లు ముందుగానే అనుమతి తీసుకోవాలనే నిబంధనలను పక్కగా అమలు చేయకపోవడంతో..అనుమతి పొందలేకపోయారన్నారు. జివో నెం. 342 ప్రకారం 1977 నుండి ఎస్సీ,ఎస్టీ టీచర్లు, ఉద్యోగులు పదోన్నతులకు అవసరమైన విద్యార్హతలను సాధించుకుంటున్నారని, ఈ అవకాశాన్ని ఈ సంవత్సరం కూడా కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.అశోక్‌కుమర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.పి నగేష్, అదనపు కార్యదర్శి టి.నాగరాజు,టీచర్లు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన యువనేత నితిన్ రెడ్డి

మడకశిర,మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రిజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని, ఎంపీ మిథున్ రెడ్డిని వైస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నితిన్ రెడ్డి హైదరాబాదులోని పెద్దిరెడ్డి నివాసం వద్ద ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, మిథున్ రెడ్డి కి పుష్పగుచ్చం అందజేశారు.

# రాయలసీమ సమాజ చైతన్య వారధులు కవులు

## రాయలసీమ మహాకవి సమ్మేళనంలో విశ్రాంత వైస్ ఛాన్సలర్ కాడ రామకృష్ణారెడ్డి




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాయలసీమ సమాజం చైతన్యం కోసం కవులు చైతన్య వారధులుగా నిలవాలని రాయలసీమ మహాకవి సమ్మేళనంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉపకులపతి ఆచార్య కాడా రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. రాయలసీమ నేల చారిత్రక, సాంస్కృతిక నెలవైనదని భావితరాలకు ఆ వారసత్వ స్ఫూర్తిని కవులు సమాజానికి అందించాలని కోరారు. రాయలసీమ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో డల్లాస్ ఏరియా రాయలసీమ అసోషియేషన్ సౌజన్యంతో అనంతపురము లోని జిల్లా పరిషత్ ప్రాంగణ సమావేశ మందిరంలో ఆదివారం నాడు 180 మంది కవులతో సీమ ప్రసిద్ధ ప్రదేశాలపై రాయలసీమ కవి సమ్మేళనం జరిగింది. రాయలసీమ సాంస్కృతిక వేదిక సమన్వయకర్త డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి కవి సమ్మేళనాన్ని సమన్వయం చేశారు. కార్యక్రమంలో ప్రముఖ రచయితలు బండి నారాయణ స్వామి, శాంతి నారాయణ, ఏలూరి యంగన్న, సడ్లపల్లి చిదంబరరెడ్డి తదితర సాహిత్య ప్రముఖులు, విశ్రాంత ఆచార్యులు లక్ష్మీనారాయణ రెడ్డి, రవీంద్రారెడ్డి, మానవతా అమరనాథరెడ్డి, రైతుసంఘం శ్రీనివాసరెడ్డి సీమ ప్రజా సంఘాల నాయకులు వెంకటేష్, రాహుల్ తదితరులు సందేశాలు ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులందరికి ఘనంగా సన్మానించారు.

# కార్మికవర్గం చైతన్యంతో పాలకవర్గ విధానాలను తిప్పికొట్టాలి

### - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** కార్మిక వర్గం వర్గ చైతన్యంతో పాలకవర్గ విధానాలను తిప్పి కొట్టాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు.ఆదివారం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్ర మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంపద సృష్టిస్తున్న కార్మిక వర్గం పై, దేశానికి వెన్నుముకైనా రైతన్నలపైన కక్షగట్టుకొని ..నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం, నల్ల చట్టాలను తీసుకువచ్చి ద్వారా కార్మిక, రైతాంగం పై కేంద్ర ప్రభుత్వ దాడి మొదలుపెట్టిందన్నారు. ఈ దాడిని తిప్పికొట్టేందుకు గత 78 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటాలు ఐక్య పోరాటాలు చేస్తున్నా..పెడా చెవిన పెట్టి నవంబర్ 21 నుండి 4 లేబర్ కోడ్ లు అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం పూనుకుందన్నారు. ఈ విధానాలను తృప్తి కొట్టేందుకు కార్మిక వర్గం వర్గ చైతన్యముతో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్న ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టేందుకు సమాహితం కావాలని రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే.రాజారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో ఐక్య ఉద్యమాలకు నాయకత్వం వహించి అనేక సమస్యల పరిష్కారానికి పోరాటాల నిర్వహిస్తున్నామని,సమస్యలు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి ఉద్యమాలు నిర్వహించి అనేక విజయాలు సాధించామని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి వి.కృష్ణుడు,నగర అధ్యక్షులు జి చిరంజీవి, జిల్లా ఆఫీస్ బేరర్ లు సి.రాజు,గోవిందు,ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి ఉద్యోగులకు పదోన్నతులు వెంటనే కల్పించాలి

### -ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య



**అనంతపురము కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆరేళ్లుగా ఆగిపోయిన ఆర్టీసి ఉద్యోగుల పదోన్నతులను వెంటనే కల్పించాలని ఏపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి.నరసయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.ఆదివారం వి.కె.భవనంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆర్.విజయ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి జి.వి. నరసయ్య, జోనల్ అధ్యక్షులు కె.కె.కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ పిటిడి ఉద్యోగుల పదోన్నతులు పై ప్రభుత్వం నుండి అనుమతి వచ్చినప్పటికీ రాష్ట్రంలో ఉన్న ఏడు ఉమ్మడీ జిల్లాలలోని..15 డివిజన్లలో న్యాయపరమైన అడ్డంకులు వచ్చాయని15 డివిజన్లలో పదోన్నతలు తాత్కలింగా నిలుపుదల చేయమని ఆదేశించారని, ఈసమస్యను అన్ని ఉద్యోగసంఘాలతో చర్చించి అర్హులైన ఉద్యోగులకు వెంటనే పదోన్నతులు ఇచ్చేలా చూడాలని డిమాండు చేశారు. స్త్రీ-శక్తి పథకము విజయవంతంగా అమలు చేసేందుకు..ప్రస్తుతం బస్సులు, సిబ్బంది సరిపోనందున మరో మూడు వేల కొత్త బస్సులు, పదివేలు సిబ్బందిని నియమించాలని ప్రభుత్వాన్ని నరసయ్య డిమాండ్ చేశారు. అనంతరం అనంతపురం డిపోలో కండక్టర్ గా ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కోశాధికారీగా పనిచేస్తున్న యస్.రామకృష్ణ పదవీ విరమణ సందర్భంగా ఈ సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జోనల్ నాయకులు కె.కొండయ్య,ఎన్ సి. శేఖర్, ఎంఆర్.ఆంజనేయులు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ వి బి.రెడ్డి,పి ఎస్.ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు సి.గోపాల్, డి ఒ. రత్నం, .మల్లికార్జున, జిల్లా ట్రెజరర్ ఎస్.రామకృష్ణ, కె.కల్లప్ప,ఎ.లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా వాదం చాటుకున్న ఉరవకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు నాగరాజు



కూడేరు ఆమిదల రాము

**కూడేరు మేజర్ న్యూస్ :-** కూడేరు మండల కేంద్రంలో ప్రధాన రహదారిలో ఒక నెల నుండి మతిస్థిమితం లేక తిరుగుతున్నటువంటి ఒక వ్యక్తిని ఉరవకొండ నియోజకవర్గం తెలుగుదేశం నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు నాగరాజు దగ్గరకు తీసుకొని చింపరి జుట్టును కత్తిరించి గుండు చేయించి స్నానం చేయించాడు. వీటికి ఆమిదల రాము తోడ్పాటు అందించి దుస్తులందించి మానవతావాదం చాటుకున్నారు. ఇది చూసిన స్థానికులు ఇరువురిని అభినందించారు. అనంతరంవదిలిపెట్టినట్లు వారు ఆయనకు భోజనం చేయించి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర వదిలిపెట్టినట్లు వారు తెలిపారు.

# బంజారాల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం

### ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రీ నాయక్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : బంజారాల హక్కుల సాధనకు సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉండి పోరాడుదామని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ (ఏఐబిఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు బానోత్.చక్రే నాయక్, జాటోత్ రాంబాబు నాయక్ అన్నారు. ఏఐబిఎస్ఎస్ అనంతపురం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభ సాయి నగర్‌లోని అంబేద్కర్ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పిటిసి వద్ద నుంచి బైకు ర్యాలీ ప్రారంభించి టవర్‌క్లాక్ సర్కిల్ మీదుగా సప్తగిరి సర్కిల్, అంబేద్కర్ భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి.చక్రే నాయక్ , రాష్ట్ర ముఖ్య సలహాదారు ఆశ్వర్థ నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న బంజారాల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. ఇప్పటికే రోడ్లు, నీటి సౌకర్యం, బస్ సౌకర్యం, సెల్ టవర్ సౌకర్యం, ఆసుపత్రి సేవలు అందని తండాలు ఉన్నాయని తెలిపారు.రాజకీయంగా బంజారాలకు అవకాశాలు కల్పించడంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకే విధంగా ఉన్నాయని తెలిపారు.బంజారాలకు టిటిడి బోర్డ్ నామినెటెడ్ పదవుల్లో స్థానం ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఇలా మాకంటూ ప్రాధాన్యత ఇవ్వడంలో పాలకులు జాప్యం చేస్తున్నారని తెలిపారు. అనంతరం ఏఐబిఎస్ఎస్ జిల్లా నూతన కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బి.బాలాజీ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా డెగావత్.రవీంద్ర నాయక్, గౌరవాధ్యక్షులు శ్రీరాములు నాయక్, జిల్లా కోశాధికారి బి.నారాయణనాయక్, జిల్లా గౌరవ సలహాదారులు సి.అశ్వర్థనాయక్, ఎస్‌సి.బాలానాయక్, డి.ఠాగూర్ నాయక్,బాబు నాయక్, జిల్లా కోఆర్డినేటర్ రంగ్లా నాయక్, జిల్లా ఉపాధ్యక్షులుగా గోపాల్ నాయక్, కె.అశోక్ నాయక్, సూర్య నాయక్, తారా చంద్ర నాయక్, నాగరాజు, రవి నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ నాయక్, తిరుపాల్ నాయక్, మహిళా విభాగం అధ్యక్షురాలు శివమ్మ బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మాబాయి, జాయింట్ సెక్రటరీ కాంతమ్మ బాయి, జాయింట్ సెక్రటరీ రాములు నాయక్, తిప్పయ్య నాయక్, గోపాల్, పబ్లిసిటీ ఇన్‌చార్జి ఎం. బన్సీలాల్ నాయక్, యూత్ ప్రెసిడెంట్ ఆంజనేయులు నాయక్, యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శి వెంకట నాయక్, వర్గింగ్ ప్రెసిడెంట్ పరమేష్ నాయక్, 55 మందితో నూతన కమిటీ ఎన్నుకున్నట్లు తెలిపారు.

# జీపీఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎం. శ్రీనివాసులు నాయక్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** గిరిజన ప్రజా సంక్షేమ సంఘం (జిపిఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎం.శ్రీనివాసుల నాయక్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గర్మా మల్లికార్జున నాయక్ ఆదివారం స్థానిక ఆర్‌ఆండ్‌బి గెస్ట్ హౌస్‌లో నియామక పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా గర్మా మల్లి కార్జున నాయక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయ పార్టీలకు అతీతంగా గిరిజన హక్కుల కోసం, గిరిజన సమస్యల పై,విద్యార్థుల పైన ఎన్నో పోరాట ఉద్యమాలు చేసిన శింగనమల మండలం నాగులగుడ్డం తండాకు చెందిన ఎం.శ్రీనివాసులు నాయక్ జీపీఎస్ఎస్ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఎం.శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని బాధ్యతగా పనిచేస్తానని, గిరిజన హక్కులను భంగం కలగకుండా ప్రతి ఒక్క గిరిజనులకు న్యాయం చేసే విధంగా నేను పోరాటలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీపీఎస్ఎస్ గౌరవ సలహాదారులు డి. నారాయణస్వామి నాయక్, నాయకులు కేశవ నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మంత్రి సుదర్శన్, గిరిజన నాయకులు నాగేంద్ర నాయక్, జెన్నే ఓబుల పతి, మిమిక్రీ ఆర్టిస్ట్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరణతో కార్మికులకు న్యాయం

### - ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించడం ద్వారానే నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు న్యాయం, సంక్షేమ పథకాలు అందుతాయని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ పేర్కొన్నారు. ఆదివారం కడపలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం రాయలసీమ, నెల్లూరు జిల్లాల ప్రాంతీయ సదస్సులో వి.రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు కూటమి పెద్దలు మా ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే..భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని ఇచ్చిందని..వెంటనే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్పకు ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రఎస్టీ కమీషన్ సభ్యులుగా నియమితులైన పి.వెంకటప్పను మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఆర్‌ఆండ్‌బి అతిథి గృహంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటప్పకు ఎంఈఎఫ్ నాయకులు శాలువా కప్పి, పూలమాల వేసి,చిరుజ్ఞాపికను అందించి సన్మానం సన్మానించారు. వెంకటప్పకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్టీ వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఎస్టీ కమీషన్ తరపున అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.గంగాధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హనుమంత రావు, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేపీ నాగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి నాగరాజు, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్ర, శ్రీనివాసులు, కిష్టప్ప, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ్, ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి, నాయకులు రామమూర్తి, బాలు, వీరయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ చిన్నారుల్లో ఆశ నింపుతున్న బేయర్ 'మేక్ దెమ్ షైన్'

## - పిల్లల జీవితాల్లో సానుకూల మార్పు, ఆత్మవిశ్వాసం పెరిగేలా అభ్యాసాలు ఏర్పాటు

**అనంతపురము మేజర్ న్యూస్** : గ్రామీణ ప్రాంతాల పిల్లల్లో ప్రతిభ ఉన్నప్పటికీ అవకాశాల కొరతతో వెనుకబడుతున్న పిల్లల కోసం బేయర్ సంస్థ ప్రత్యేకంగా 'మేక్ దెమ్ షైన్' కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుంది.ప్రతి పిల్లవాడిలో ఉన్న సామర్థ్యాన్ని గుర్తించి, దాన్ని వెలికి తీశే బాధ్యత సమాజానిదేనన్న భావనతో చొరవ చేపట్టినట్లు సంస్థ



తెలిపింది. విద్యను అనుభవంగా మార్చడమే ఈ కార్యక్రమ ప్రత్యేకతగా నిలిచింది.పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరిగేలా సంభాషణాత్మక అభ్యాసాలు ఏర్పాటు చేశారు. ఆలోచనా శక్తి, సృజనాత్మకతను పెంచే కార్యక్రమాలు ఇందులో కీలకంగా నిలిచాయి.భావోద్వేగ వికాసానికి యోగా, అనుసంధాన శిక్షణల ద్వారా పిల్లలను లోపల నుంచి బలపరుస్తున్నారు. ఇది వారి వ్యక్తిగత ఎదుగుదలకి దోహదపడుతోందని నిర్వాహకులు చెబుతున్నారు.ఇంటిగ్రేటర్ ఫౌండేషన్ సహకారంతో రెండు వారాల పాటు సాగే శిక్షణా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. నిర్మాణాత్మక పద్ధతిలో ప్రతి దశను రూపొందించారు.మొదటి విడతలో వంద మంది పిల్లలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారు. వారిలో నాయకత్వ లక్షణాలు, ధైర్యం పెరుగుతున్నాయని సంస్థ తెలిపింది.సమాజాన్ని మార్చే శక్తి పిల్లల చేతుల్లోనే ఉంటుందన్న నమ్మకంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని, ప్రతిభావంతులను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తామని బేయర్ వెల్లడించింది.

# నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న దైవజనులు

## ఘనంగా 5వ వార్షికోత్సవ మరియు సెమీ క్రిస్మస్ వేడుకలు పాస్టర్లకు నూతన వస్త్రాల పంపిణీ

**గుమ్మగట్ట మేజర్ న్యూస్:** షాలేము ప్రార్థన మందిరం 5వ వార్షికోత్సవ మరియు సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం మండల పరిధిలోని ఎస్ కొత్తపల్లి గ్రామం నందు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగికులుగా రెవరెండ్ డాక్టర్ ఏసుదాసు విజయవాడ అదేవిధంగా యూనిటెడ్ ఇన్ క్రైస్ట్ విశాఖపట్నం ఎం ప్రసాద్ కుమార్ , తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బిటిపి చిన్నకృష్ణ వార్షికోత్సవానికి మరియు సెమీ క్రిస్మస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేరి రావడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య ప్రసంగికులైన రెవరెండ్ డాక్టర్ ఏసుదాసు మాట్లాడుతూ కొత్తపల్లి గ్రామం నందు షాలేము ప్రార్థన మందిరము దాదాపుగా ప్రభువు దర్శన మేరకు ఐదవ సంవత్సరం వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడానికి దేవాది దేవుడు ప్రభువైన ఏసుక్రీస్తు ఎంతో కృప చూపాడు ఏసుక్రీస్తు అందరికీ ప్రభువు నమ్మిన వారికి రక్షణ నమ్మలేని వారికి నిత్య నరకము అంటూ ప్రసంగిస్తూ కార్యక్రమానికి చేరువచ్చిన దాదాపు 30 మంది పాస్టర్లకు మరియు సతీమణులకు నూతన వస్త్రాలను బహూకరించడం జరిగింది అదేవిధంగా ఐదవ వార్షికోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరిగించారు ముఖ్య ప్రసంగికులు అయినా ఏసుదాసు, మరియు ప్రసాద్ కుమార్ ను సాలేము ప్రార్థన మందిరం సంఘ నాయకులు పి జాన్ పాల్ స్థానిక సంఘ కాపరి పి జాన్సన్ చేరి వచ్చిన దైవజనులు అందరూ కలిసి ముఖ్య ప్రసంగికులను సాలువా కప్పి ఘనంగా సన్మానించారు అదేవిధంగా వార్షికోత్సవ మరియు సెమీ క్రిస్మస్ కు చేరువచ్చిన వారిని



ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బీటిపి చిన్న కృష్ణ మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు దేవుని కాపుదల తోడు భద్రత సాలేము మినిస్ట్రీపై ఉన్నది అని ముందు కూడా దేవుడు నడిపిస్తాడని చేరి వచ్చిన వారందరికీ కూడా మరియు రాష్ట్ర ప్రజలందరికీ కూడా అడ్వాన్స్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో గోనభావి పిలిప్పీ సువార్తమ్మ కుటుంబ సభ్యులు గోనభావి మమ్రే ప్రార్థన మందిరం సంఘ పెద్ద తిమోతి తిప్పేస్వామి,ముఖ్య ప్రసంగీకులు రెవరెండ్ డాక్టర్ ఏసుదాసు విజయవాడ,యూనిటెడ్ ఇన్ క్రైస్ట్ ఎం ప్రసాద్ కుమార్ విశాఖపట్నం, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి టి పి చిన్నకృష్ణ, రాయదుర్గం నియోజకవర్గం పాస్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ సురేష్,సీనియర్ జర్నలిస్టు ప్రభుదాసు, పాస్టర్లు యాకోబు, మోషే, జేమ్స్,చందు, ఇస్సాకు, రాజు, మత్తయి, వెంకటేష్, మల్లికార్జున,ఐటిడిపి మండల అధ్యక్షులు రవి కుమార్,సంఘం సభ్యులు శివమ్మ,కృపమ్మ,డేవిడ్, నిర్మలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యావేత్త డి ఎర్రిస్వామి కన్నుమూత

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన ప్రముఖ విద్యావేత్త శ్రీ విఠల్ రుక్మిణి విజయ అనాథ వృద్ధాశ్రమ వ్యవస్థాపకులు డి ఎర్రిస్వామి అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతి చెందారు. గతంలో దాదాపు నాలుగు దశాబ్దాల కాలంగా ఎంతోమందికి ఉచిత విద్యను బోధించి వారిని ప్రయోజకులను చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడుగా ఆయన విశిష్ట సేవలు అందించి అందరి నుంచి ప్రశంసలు పొందారు. వృద్ధాశ్రమం స్థాపించి ఎంతోమంది అనాథ వృద్ధులను చేరదీశారు. కొంతకాలం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి వచ్చిన రోగులతో పాటు వారి సహాయకులకు మధ్యాహ్నం సమయాన ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించి అందరి మన్ననలు పొందారు. నేడు 11 గంటలకు పాతపేటలోని ఆయన స్వగృహం నుంచి అంతిమయాత్ర ప్రారంభించి, తదనంతరం ఆయనకు తుది వీడ్కోలు పలకనున్నారు.

## వైయస్సార్సీపి నాగిరెడ్డిపల్లి

# గ్రామ కమిటీని ఏకగ్రీవ ఎన్నిక

**కూడేరు మేజర్ న్యూస్ :-** కూడేరు మండలం ఇప్పేరు గ్రామపంచాయతీ నాగిరెడ్డిపల్లి గ్రామ కమిటీ ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీ అధ్యక్షులు అవుల సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శిలు: బావాకాటి వెంకటేశ్వరరెడ్డి, యం రమేష్, వై రాము, డి జయప్ప, కార్యదర్శులు, యం సంగప్ప, డి వీరభద్రి, ఈశ్వరయ్య, టీ వాసుదేవరెడ్డి, కమిటీ సభ్యులు:డి ఈశ్వరయ్య, పోబ్బుల ఓబులేసు, డి సంగప్ప డి వినయ్, బీరే ఓబుళపతి, యం నాగరాజు, అనుబంధ విభాగం అధ్యక్షులు : రైతు విభాగం అధ్యక్షులు:టీ హనుమంతరెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు: యం శ్రీనాథ్, బీసీ సెల్ అధ్యక్షులు: ఈశ్వరయ్య సోషల్ మీడియా: అధ్యక్షులు: మోహన్, విద్యార్థి విభాగం అధ్యక్షులు: గురుప్రసాద్, మహిళ విభాగం : యం భారతి వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది వీరికి ఎంపీపీ నారాయణ రెడ్డి బైరెడ్డి రామచంద్రారెడ్డి వైస్సార్సీపీ నాయకులు డి సుబ్బయ్య పుల్లన్న జగన్ నాథ రెడ్డి ధనుంజయ అభినందనలు తెలుపుతూ పార్టీ కోసం కృషి చేయాలి అని వివరించారు కొత్తగా ఎన్నుకోబడిన నూతన సభ్యులు అందరు లిఉరవకొండ మాజీ %మీూా% వై విశ్వేశ్వరరెడ్డి మరియు యువనేత వై ప్రణయ్ కుమార్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపినారు ఈకార్యక్రమంలో కలగల్ల గ్రామ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనంతపురం బస్టాండ్ వద్ద సందడి !! యువతిని కారులో తీసుకెళ్తున్నారనే అనుమానంతో కలకలం!! బెంగళూరులో మొదలైన, లవ్,లివింగ్ రిలేషన్ షిప్ వివాదం పోలీస్ స్టేషన్ వరకు . అనంతపురం వన్ టౌన్ పోలీసుల విచారణ

# కాశ్మీర్ యువతీ.. కదిరి యువకుడు

## అనంతపురంలో గొడవ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి చేరిన పంచాయతి..




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రైవేట్ లాడ్జ్, వద్ద ఇద్దరు యువకులు గొడవ పడుతూ, ఒక యువతిని కారులోకి ఎక్కించేందుకు ప్రయత్నించడంతో స్థానికుల్లో ఉద్రిక్తత నెలకొంది. అనుమానం వచ్చిన ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, వన్ టౌన్ పోలీస్‌లు ఘటనాస్థలానికి చేరుకుని యువకులు,యువతిని స్టేషనుకు తరలించి విచారణ ప్రారంభించారు.

**ఘటన వివరాల్లోకి వెళ్తే!!**

కదిరికి చెందిన ఓ యువకుడు బెంగళూరులో కుక్కపిల్లలు అమ్మే షాప్ నిర్వహిస్తున్నాడు. అదే నగరంలో ఉన్న ఓ పబ్బులో రిసెప్షన్‌గా పని చేసే యువతితో పరిచయం పెరిగి, ఇద్దరి మధ్య ప్రేమ పెరిగి లివింగ్ రిలేషన్‌షిప్‌లో తొమ్మిది నెలలు కలిసి ఉన్నారు.

**అయితే అసలు మలుపు ఇక్కడే ఉంది!!**

ఆ వ్యక్తికి అప్పటికే పెళ్లి అయ్యి ఒక కొడుకు కూడా ఉన్నాడు. కుటుంబ విభేదాల నేపథ్యంలో భార్య, కొడుకు వేరుగా ఉంటున్నప్పటికీ అతను పబ్‌లో పరిచయమైన యువతితో సహజీవనం కొనసాగిస్తున్నాడు. ఇటీవల ఇద్దరి మధ్య మనస్పర్థలు పెరగడంతో గొడవలు తీవ్రరూపం దాల్చాయి.,కొన్ని రోజులుగా బెంగళూరులో తిరిగి తిరిగి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో నిన్న అనంతపురం చేరిన ఈ జంట, ఫ్రెషప్ కోసం ఓ ప్రైవేటు లాడ్జ్‌లో దిగారు. అక్కడ మళ్లీ వాగ్వాదం చెలరేగింది.

**యువతి..** నన్ను మాయ మాటలతో తీసుకుని వచ్చి జీవితం నాశనం చేశావు. ఇప్పుడు నన్ను, ఇబ్బంది పెడుతూ నా జీవితాన్ని నాశనం చేస్తున్నావ్ నేను నా ఇంటికి వెళ్తా.. అని తీవ్రంగా విమర్శించగా, ఇద్దరిమధ్య ఘర్షణ మరింత పెరిగింది. ఇదే సమయంలో బయటకు వచ్చిన గొడవపై స్థానికులు అనుమానించి కిడ్నాప్ చేస్తున్నారేమో అని భావించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

**పోలీస్ విచారణ కొనసాగుతుంది**

సమాచారం అందుకున్న వన్ టౌన్ పోలీస్‌లు ముగ్గురినీ స్టేషన్‌కు తీసుకువెళ్లి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. యువతి తల్లిదండ్రులు, స్నేహితులు మరియు యువకుడి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని చేరవేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. కేసు పట్ల పూర్తి స్థాయి పరిశీలన జరుగుతోందని తెలిపారు. ప్రేమ,లవ్ రిలేషన్‌షిప్ అన్న పేరుతో కుటుంబాలు విడిపోవడం, భావోద్వేగ ఆధారంగా జీవితం నిర్ణయించుకోవడం ప్రస్తుతం సామాజికంగా పెరుగుతున్న సమస్యగా మారింది. అర్థం లేని నిర్ణయాలు బాధను పెంచుతాయి. నమ్మకం, నిజాయితీ లేకుండా ఏర్పడిన సంబంధాలు చివరికి పోలీస్ స్టేషన్ వద్ద ముగియడం విచారకరం.






# ఆర్‌ఎస్ బిల్డర్స్ డెవలపర్స్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎంపీటీసీ మహబూబ్ బీ

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 30:** ఆర్ ఎస్ బిల్డర్స్ మరియు డెవలపర్స్ అనంతపురం ( అర్బన్) రుద్రంపేట పంచాయతీ డీమార్ట్ సమీపమున ఆర్ఎస్ బిల్డర్స్ మరియు డెవలపర్స్ కార్యాలయమును ప్రారంభించి చైర్మన్లు రఫీ మరియు షాహినా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రుద్రంపేట ఎంపీటీసీ మహబూబ్ బీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూ అనంతపురంలో తక్కువ ధరకే వెంచర్లు వేసి ప్లాట్లు తక్కువ ధరకే అందించబోతున్నారని చైర్మన్ లకు అభినందించారు. ప్రజలు కూడా ఈ మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సాదిక్ వలి మరియు వెంకట్రాముడు, అక్కమ్మ ,నాగమణి, ఆరిఫా తదితరులు పాల్గొన్నారు.